APTEL /26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 178 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 మంగళవారం 18 ఆగస్టు 2026 వెల : 05/-

## డీఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు..

# దమ్మంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి

### వైసీపీకి చంద్రబాబు సవాల్

- మెగా డీఎస్సీ నియామకాల్లో అంతా పారదర్శకమేనన్న సీఎం చంద్రబాబు
- అసెంబ్లీలో సుదీర్ఘ ప్రసంగం
- డీఎస్సీపై వైసీపీది హిట్ అండ్ రన్ తరహా దుష్ప్రచారం అంటూ ఫైర్
- దమ్మంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని ప్రతిపక్షానికి సవాల్
- 148 రోజుల్లో 15,941 ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేశామని వెల్లడి
- అసెంబ్లీకి రాకుండా బయట పబ్జీలు ఆడుకుంటున్నారని విమర్శ



ఆగష్టు 17 : మెగా డీఎస్సీ నియామకాల్లో ఒక్క డీవియేషన్ కూడా జరగలేదని, ప్రతిభ ఆధారంగానే అత్యంత పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ అంశంపై వైసీపీ చేస్తున్నది కేవలం హిట్ అండ్ రన్ ఆరోపణలేనని, వారికి దమ్ము, ధైర్యం ఉంటే శాసనసభకు వచ్చి చర్చించాలని ఆయన సవాల్ విసిరారు. ఒడిశా కూలీలతో, 90 ఏళ్ల జగన్ జెన్ జీ వృద్ధులతో ఫేక్ ప్రదర్శనలు చేయిస్తూ డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన

2 లో



## స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే

# భారీ కుట్ర భగ్నం

- ఐఎస్ఐ అండతో పనిచేస్తున్న షాజాద్ భట్టి ఉగ్ర నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశామన్న అమిత్ షా
- స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దాడుల కుట్రను భగ్నం చేశామన్న అమిత్ షా
- 14 రాష్ట్రాల్లో విస్తృతంగా ఆపరేషన్లు.. 200 మందికి పైగా అరెస్ట్

పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతుతో కార్యకలాపాలు సాగిస్తున్న 'షాజాద్ భట్టి నెట్‌వర్క్' అనే ఉగ్రవాద ముఠాను పూర్తిగా నిర్మూలించినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దేశంలో విధ్వంసక దాడులు చేసేందుకు పన్నిన

2 లో

# కోనసీమలో కలకలం..

### ఈ నెల 3న చేపల వేటకు వెళ్లి తిరిగిరాని మత్స్యకారులు

- ఈ నెల 13 నాటికే తిరిగి రావాల్సిన మత్స్యకారులు



2లో



# 22-A వివాదం..

2 లో

### ప్రజలు ఆందోళన చెందవద్దన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

22-A వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. 22-A బూచి పేరు మీద ప్రజలను ఆఫీస్‌ల చుట్టూ తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 22-A జెన్యూన్ కేసుల పరిష్కారం కోసం ఉన్నత స్థాయి



## అసెంబ్లీలో మంత్రుల సరదా సంభాషణ..

### మంత్రి సత్యకుమార్‌పై లోకేశ్ చమత్కారం

అమరావతి, ఆగష్టు 17 : ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల ప్రారంభంలో మంత్రుల మధ్య జరిగిన సరదా సంభాషణ ఆసక్తికరంగా మారింది. ఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ యాదవ్.. బీజేపీ కండువాతో శాసనసభలోకి వచ్చారు. ఈ క్రమంలో ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సరదాగా స్పందించారు. 'సత్యగారూ.. మీకెందుకండి ప్రత్యేకంగా పార్టీ కండువా? మీరు బీజేపీ అని లోకమంతా

2 లో



## అమరావతిలో విద్యా విప్లవానికి శ్రీకారం..

### రూ.25 కోట్లతో ఆధునిక పాఠశాల నిర్మాణం

అమరావతి, ఆగష్టు 17 : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని అబ్బురాజుపాలెంలో అమరావతి ఎడ్యుకేషనల్ & కల్చరల్ అకాడమీ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. E3-N14 జంక్షన్ వద్ద మూడు ఎకరాల విస్తీర్ణంలో డి.ఏ.వి. అమరావతి రైతు విద్యాలయ వేదాంతం గ్రూప్ ఆధ్వర్యంలో ఈ విద్యాసంస్థను నిర్మించనున్నారు. ప్రస్తుతం నర్సరీ

మిగతా 2వ పేజీలో..

### ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ఎయిర్‌పోర్టు

# శాశ్వత మైలురాయి



అమరావతి, ఆగష్టు 17 : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గమ్యానికి కొత్త రెక్కలు తొడుగుతూ భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో నేటి నుంచి సేవలు ప్రారంభం కావడం ఎంతో ఆనందదాయకమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. హైదరాబాద్ నుంచి వచ్చిన ఇండిగో విమానం విజయవంతంగా ల్యాండ్ కావడంతో రాష్ట్ర ప్రగతి చరిత్రలో ఒక అద్భుత ఘట్టంగా ఆవిష్కృతమైందని తెలిపారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరుతో నిర్మితమైన

మిగతా 2లో...

## రాహుల్ గాంధీకి ఊరట..

### ఆస్తుల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..



ఆగష్టు 17 : కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంపై

2లో

### నిజాలు బయటకు రావాలంటే

# సీబీఐ విచారణ ఒక్కటే సరైన మార్గం

- డీఎస్సీ అంశంపై శాసనమండలిలో వైసీపీ రచ్చ
- నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలన్న బొత్స సత్యనారాయణ
- నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని మండిపాటు



ఆగష్టు 17 : ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాలు మెగా డీఎస్సీ వివాదంతో తీవ్ర ఉద్రిక్తతల మధ్య ప్రారంభమయ్యాయి. కూటమి ప్రభుత్వం చేపట్టిన టీచర్ నియామకాల ప్రక్రియలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయంటూ ప్రతిపక్ష వైసీపీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. దీనిపై సభలో సమగ్ర చర్చ జరగాలని, బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స

2 లో

## డీఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు.. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి

తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇవాళ శాసనసభలో మెగా డీఎస్సీ నియామకాలపై జరిగిన చర్చలో సీఎం సుదీర్ఘంగా మాట్లాడారు.

విద్యాభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉంది

విద్యార్థులకు మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే వారే అత్యుత్తమ మానవ వనరులుగా తయారవుతారని తమ ప్రభుత్వం విశ్వసిస్తుందని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ హయాంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, మహిళా యూనివర్సిటీ ఏర్పాటుతో విద్యా సంస్కరణలకు శ్రీకారం చుట్టామని గుర్తుచేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి కిలోమీటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, మండలానికి ఓ జూనియర్ కాలేజీ, జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశామని తెలిపారు. 2019-24 మధ్య ఐదేళ్లలో ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయని పాలకులు, విద్యారంగంపై డబ్బాలు కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు 14 డీఎస్సీలు జరిగితే, వాటిలో 11 డీఎస్సీలను టీడీపీ, ఎన్డీయే ప్రభుత్వాల హయాంలోనే నిర్వహించి, అవినీతికి ఆస్కారం లేకుండా నియామకాలు చేపట్టామని వివరించారు.

148 రోజుల్లోనే పారదర్శకంగా నియామకాలు

గత పాలకులు ఐదేళ్లలో చేయలేని పనిని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకంతో చేసి చూపించామని చంద్రబాబు అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉద్యోగాలను కేవలం 148 రోజుల్లోనే పారదర్శకంగా భర్తీ చేశామని వివరించారు. టెట్, డీఎస్సీ నోటిఫికేషన్ల నుంచి హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్ల ప్రక్రియ వరకు అన్నీ కట్టుదిట్టంగా చేపట్టామన్నారు. 13 సబ్జెక్టులకు 42 వేల ప్రశ్నలను ఎంపిక చేసి, 154 కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత (సీబీటీ) విధానంలో పరీక్షలు నిర్వహించి, ఫలితాలను కూడా పారదర్శకంగా విడుదల చేశామని తెలిపారు. మెరిట్ కమ్ రోస్టర్ విధానంలోనే పూర్తి ప్రతిభ ప్రకారం 15,941 మందిని ఎంపిక చేశామని, నియామక ప్రక్రియ వివరాలన్నీ ఆన్‌లైన్‌లో ఉన్నాయని, ఇంతకంటే పారదర్శకత ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ఫిర్యాదుల పరిష్కారానికి జోనల్, రాష్ట్రస్థాయి కమిటీలతో పాటు అప్పీలేట్ అథారిటీని కూడా ఏర్పాటు చేశామన్నారు.

వైసీపీవి ఫేక్ ఆందోళనలు, కుట్రలు

డీఎస్సీపై వైసీపీ నిరాధార ఆరోపణలు చేస్తోందని సీఎం ధ్వజమెత్తారు. "గొడ్డలి పార్టీ నేతలు ఒడిశా కూలీలతో, 90 ఏళ్ల జగన్ జెన్‌జీ వ్యక్తులతో ఫేక్ ధర్నాలు చేయిస్తున్నారు. ప్రభుత్వంలో పనిచేసి రిటైరైన ఓ ఐఏఎస్ అధికారి, ఓ మాజీ మంత్రి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు" అని విమర్శించారు. వైసీపీ ఆరోపణలను సహించలేకే డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన టీచర్లే స్వయంగా రోడ్లపైకి వస్తున్నారని, మొన్న కర్నూలులో, నిన్న విజయవాడలో భారీగా ఆందోళనలు చేశారని గుర్తుచేశారు. "పిల్లలకు పాఠాలు చెబుతాం.. మా ప్రతిభను కించపరిస్తే గుణపాఠం కూడా చెబుతాం" అని వారు నినదించిన విషయాన్ని చంద్రబాబు సభ దృష్టికి తెచ్చారు.

అసెంబ్లీకి రాకుండా పబ్జీలా?

తమ ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ అని, కుట్రలు చేసే పార్టీలకు కాదని చంద్రబాబు తేల్చిచెప్పారు. "ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి. అడ్డంగా దొరికిపోతామనే భయంతో వారు సభకు రావడం లేదు. సిగ్గులేని ఆ పార్టీ సభ్యులు అసెంబ్లీకి రాకుండా బయట పబ్జీలు ఆడుకుంటున్నారు. రెండున్నరేళ్లుగా సభకు రాకుండానే జీతాలు, ప్రివిలేజెస్ తీసుకుంటున్నారు. నా జీవితంలో ఇలాంటి పార్టీని చూడలేదు" అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనకు ప్రజల పట్ల పూర్తి బాధ్యత ఉందని, రాష్ట్రంలో ఎలాంటి కుట్రలు పనిచేయవని, ఉపాధ్యాయ నియామకాలు అత్యంత జవాబుదారీతనంతో జరిగాయని సీఎం పునరుద్ఘాటించారు.

## నిజాలు బయటకు రావాలంటే సీబీఐ విచారణ ఒక్కటే సరైన మార్గం

సత్యనారాయణ డిమాండ్ చేశారు. నియామకాల్లో చోటుచేసుకున్న అవకతవకలు, స్పోర్ట్స్ కోటా కేటాయింపుల్లో అవకతవకల్లో నిజాలు బయటకు రావాలంటే సీబీఐ విచారణ ఒక్కటే సరియైన మార్గమని ఆయన స్పష్టం చేశారు. శాసనమండలిలో వైసీపీ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించడంతో సభలో ఒక్కసారిగా కలకలం రేగింది. కూటమి ప్రభుత్వం 'మెగా డీఎస్సీ' పేరుతో నిరుద్యోగులను 'దగా డీఎస్సీ'గా మోసం చేసిందని విపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. పరీక్షలు రాయని వారికి కూడా ఉద్యోగాలు ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయని, ఉద్యోగాల బేరసారాలకు సంబంధించిన ఆడియో టేపులు బయటకు వచ్చినా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక మర్మమేంటని బొత్స ప్రశ్నించారు. ప్రతిపక్షం లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వం చర్చ నుంచి పారిపోతోందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 నియామకాలపై అధికార పక్షం చేస్తున్న ఆరోపణలనూ ప్రస్తావించారు. నిజంగా గ్రూప్-1లో అక్రమాలు జరిగాయని భావిస్తే, దానితో పాటు ప్రస్తుత డీఎస్సీ ప్రక్రియపై కూడా ఒకేసారి సీబీఐ విచారణ వేయాలని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్రంలో మూడేళ్ల క్రితం నుంచి ఉద్యోగార్థులు ఎదురుచూస్తున్న తరుణంలో, మెరిట్ జాబితా నిర్వహణలో పారదర్శకత లోపించిందని దుయ్యబట్టారు.

## అసెంబ్లీలో మంత్రుల సరదా సంభాషణ.. మంత్రి సత్యకుమార్‌పై లోకేశ్ చమత్కారం

తెలుసు కదా!' అంటూ సరదాగా లోకేశ్ చమత్కరించారు. లోకేశ్ వ్యాఖ్యలకు సీనియర్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కూడా సరదాగా జత కలిశారు. 'అవును సర్.. జాతీయ స్థాయిలో ప్రముఖ నేతల్లో సత్యగారు కూడా ఒకరు' అంటూ సత్యకుమార్‌ను ప్రశంసించారు. దీంతో అక్కడి వాతావరణం మరింత ఆహ్లాదకరంగా మారింది.

అనంతరం లోకేశ్ మరోసారి సత్యకుమార్‌ను చమత్కరించారు. 'మా పార్టీ వారికి కూడా క్రమశిక్షణ గురించి నేర్పించండి' అంటూ సత్యకుమార్‌ను ఉద్దేశించి లోకేశ్ సరదాగా వ్యాఖ్యానించారు. ఈ సమయంలో పక్కనే ఉన్న టీడీపీ ఎమ్మెల్యే ఒకరు 'పార్టీ ఫస్ట్, సర్!' అని స్పందించారు. దీనికి సత్యకుమార్ యాదవ్ చిరునవ్వుతో సమాధానం ఇచ్చారు. 'నేషన్ ఫస్ట్.. పార్టీ నెక్ట్స్.. సెల్ఫ్ లాస్ట్!' అని ఆయన పేర్కొన్నారు. సత్యకుమార్ చెప్పిన ఈ మాటలు అక్కడున్న మంత్రులు, ఎమ్మెల్యేలను ఆకట్టుకున్నాయి. దీంతో శాసనసభ ప్రాంగణంలో నవ్వులు పూశాయి. ఈ సరదా సంభాషణలో రాజకీయ పార్టీల మధ్య ఉన్న స్నేహపూర్వక వాతావరణం, నేతల మధ్య ఉన్న అనుబంధం స్పష్టంగా కనిపించింది. బీజేపీ జాతీయ కార్యదర్శిగా సత్యకుమార్ రాజకీయ ప్రాధాన్యాన్ని అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. అయితే, లోకేశ్ తనదైన శైలిలో చమత్కరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా 'నేషన్ ఫస్ట్.. పార్టీ నెక్ట్స్.. సెల్ఫ్ లాస్ట్!' అనే సత్యకుమార్ వ్యాఖ్య చర్చనీయాంశంగా మారింది. శాసనసభ సమావేశాలు సాధారణంగా రాజకీయ చర్చలు, విధానపరమైన అంశాలతో సాగుతుండగా, ఈ సమయంలో చోటుచేసుకున్న ఈ సరదా సంభాషణ మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య నవ్వులు తెప్పించింది.

## 22-A వివాదం.. ప్రజలు ఆందోళన చెందవద్దన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..

కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జెన్యూన్ కేసుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18005- 994788కి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రైవేట్ ఆస్తులు 22-A జాబితాలో పెట్టిన అంశం మా దృష్టికి వచ్చింది. మేడ్చల్ జిల్లాలో అత్యధికంగా 511 అప్లికేషన్లు, రంగారెడ్డి జిల్లాలో 146 అప్లికేషన్లు వచ్చాయి. హైదరాబాద్‌లో 49, సంగారెడ్డిలో 38 అప్లికేషన్లు వచ్చాయి. ప్రైవేటు భూమిని 22-A కింద పెట్టారని 757 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇవన్నీ 22-A జాబితాలోకి ఎందుకు వచ్చాయనే అంశంపై చర్చించాం. ప్రైవేటు ఆస్తుల యజమానులను ఇబ్బందిపెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. గ్రౌండ్ రియాలిటీ ఎలా ఉందనే అంశంపై సమీక్షించాం. న్యాయంగా ఉన్నవాటిని త్వరలోనే నిషేధిత జాబితా నుంచి తొలగిస్తాం'.. 'ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. కోర్టులకు వెళ్లాల్సిన పనిలేదు. అధికారులకు అప్లికేషన్స్ ఇస్తే చాలు. న్యాయబద్ధమైన మీ ఆస్తులకు తొందరగా క్లియరెన్స్ అభిస్తుంది. ప్రజలు ఆందోళన చెందవద్దు. కొన్ని ప్రాంతాల్లో అధికారుల తప్పిదాలను గుర్తించాం. కోర్టు ఆదేశాలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయకపోవడం వల్లే సమస్య ఏర్పడింది. అధికారుల తప్పిదాలను సవరణ చేస్తున్నాం. నిజమైన కేసులు త్వరలోనే పరిష్కారం అవుతాయి' అని అన్నారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ఎయిర్‌పోర్టు శాశ్వత మైలురాయి

ఈ అంతర్జాతీయ విమానాశ్రయం కేవలం రవాణా సౌకర్యాల విస్తరణ మాత్రమే కాదని, ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల ఆకాంక్షలకు నిలువెత్తు రూపమని చెప్పుకొచ్చారు. ఈ విమానాశ్రయం మూలంగా కొత్త పెట్టుబడులు, పారిశ్రామిక అవకాశాలు మెరుగుపడి, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మరింత విస్తరించాలని పవన్ కోరుకున్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది శాశ్వత మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు. భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం దేశంలోనే అత్యుత్తమ విమానాశ్రయాల్లో ఒకటిగా ఎదిగి, ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి సేవలు అందిస్తూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ఎక్స్‌లో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

## మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు

### హత్య ఘటనపై ఆరా... కేసును త్వరితగతిన ఛేదించేందుకు అధికారులకు పలు కీలక సూచనలు

ఒంగోలు, :ప్రకాశం జిల్లా దర్శి మండలం బొట్లపాలెం గ్రామానికి చెందిన ముత్తుకూరు శ్రీదేవి (43) అనే మహిళ మద్ది పాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్లంపల్లి సమీపంలో పైపుల ఫ్యాక్టరీ ఎదురుగా సోమవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినారు. ఈ నేపథ్యంలో హత్య జరిగిన నేరస్థలాన్ని ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐ.పి.ఎస్., గారు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం నేరస్థలానికి చుట్టుపక్కల పరిశీలించి, హత్య జరిగిన విధానం, నేరం జరిగిన తీరు తదితర అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది సేకరించిన ఆధారాలను ఎస్పీ గారు క్షుణ్ణంగా పరిశీలించారు. నేరస్థలంలో లభించిన ప్రతి ఆధారాన్ని జాగ్ర త్తగా భద్రపరచాలని అధికారుల ను ఆదేశించారు. నేరం జరిగిన తీరును బట్టి మృతురాలి గత చరిత్ర, ఆమెకు సంబంధించిన వ్యక్తులు, అనుమానితుల వివరాలపై అన్ని కోణాల్లో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని సూచించారు.

## రాహుల్ గాంధీకి ఊరట.. ఆస్తుల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..

అలహాబాద్ హైకోర్టులో కొనసాగుతున్న విచారణను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు నిలిపివేయాలని ఆదేశించింది. అలాగే ఈ కేసులో సీబీఐ, ఈడీ ఎలాంటి నివేదికను ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టుకు సమర్పించ కూడదని స్పష్టం చేసింది. రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చి, వి. మోహనాలతో కూడిన ధర్మాసనం విచారించింది. అలహాబాద్ హైకోర్టు ఇప్పటికే ఈ కేసులో తదుపరి విచారణను ఆగస్టు 20న చేపట్టనుంది. అయితే హైకోర్టు విచారణను తదుపరి ఆదేశాల వరకు వాయిదా వేయాలని తాజాగా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తమ దర్యాప్తు లేదా పరిశీలనకు సంబంధించిన ఎలాంటి నివేదికను హైకోర్టుకు సమర్పించకుండదని పేర్కొంది. రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని కర్ణాటకకు చెందిన బీజేపీ కార్యకర్త విఘ్నేశ్ శిశిర్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ వ్యవహారం అలహాబాద్ హైకోర్టుకు వెళ్లింది. రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలను పరిశీలించాలని సీబీఐ, ఈడీకి హైకోర్టు గతంలో సూచించింది. ఈ ఆదేశాలను రాహుల్ గాంధీ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అంతేకాకుండా ఈ కేసు విచారణను అలహాబాద్ హైకోర్టు నుంచి ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని ప్రత్యేక పిటిషన్ కూడా దాఖలు చేశారు.

## కోనసీమలో కలకలం.. ఈ నెల 3న చేపల వేటకు వెళ్లి తిరిగిరాని మత్స్యకారులు

ఆగష్టు 17 : చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు తిరిగిరాకపోవడంతో కోనసీమ జిల్లాలో తీవ్ర కలకలం రేగింది. అల్లవరం మండలం ఓడలరేవు ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు చెందిన బోటులో ఈ నెల 3న ఎనిమిది మంది మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లారని, నిర్ణీత గడువు ప్రకారం ఈ నెల 13 నాటికే తిరిగి రావాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఒడ్డుకు చేరలేదని జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్ తెలిపారు. మత్స్యకారుల వద్ద 15 రోజులకు సరిపడా రేషన్ నిల్వలు, 1,000 లీటర్ల డీజిల్ మాత్రమే ఉంది. ఈ పరిస్థితుల్లో ఫోన్లలో కూడా వారిని సంప్రదించేందుకు వీలుకాకపోవడంతో జిల్లా యంత్రాంగం అత్యంత అప్రమత్తమైంది. బోటు విశాఖపట్నం నుంచి ఒడిశాలోని పారాదీప్ తీర ప్రాంతాల వైపు వెళ్లి ఉండవచ్చని భావిస్తున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడన పరిస్థితులు ఉన్న నేపథ్యంలో, పరిస్థితి తీవ్రతను గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే ఇండియన్ కోస్ట్‌గార్డ్‌తో పాటు జిల్లా ఎస్పీ రాహుల్ మీనాతో సమన్వయం చేసుకుని సముద్రంలో విస్తృత గాలింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బోటు యజమాని, బాధిత కుటుంబాల వివరాలను సేకరించి కోస్ట్‌గార్డ్‌కు అందించినట్లు అధికారులు తెలిపారు. తీర ప్రాంతంలో తమ వారి ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనతో ఎదురుచూస్తున్నారు.

## అమరావతిలో విద్యా విప్లవానికి శ్రీకారం.. రూ.25 కోట్లతో ఆధునిక పాఠశాల నిర్మాణం

నుంచి 5వ తరగతి వరకు తరగతులు కొనసాగుతుండగా, వచ్చే విద్యా సంవత్సరం నుంచి రెండు సెక్షన్లతో విద్యార్థుల సంఖ్యను పెంచే ప్రణాళిక ఉంది. భవిష్యత్‌లో 12వ తరగతి వరకు విద్యాబోధన అందించేలా అకాడమీని అభివృద్ధి చేయనున్నారు. పూర్తిస్థాయిలో 2,500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా.. సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో పాఠశాల భవనాన్ని నిర్మించనున్నారు. ఈ నిర్మాణానికి సుమారు రూ.25 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. రైతులు, దాతల విరాళాలతో నిర్మాణ ఖర్చులను సమీకరించనున్నారు. ప్రతి రూపాయి ఖర్చుకూ పూర్తి లెక్కలు నిర్వహిస్తామని స్కూల్ సెక్రెటరీ అనుముల బాల మురళీకృష్ణ తెలిపారు. తక్కువ ఫీజులతో నాణ్యమైన, ఉన్నత విద్య అందించడం ప్రధాన లక్ష్యమని.. రెండేళ్లలో రాష్ట్రంలోని టాప్-10 విద్యాసంస్థల్లో అకాడమీని నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఏపీ సీఆర్డీఏ, ముఖ్యమంత్రి సహాయ సహకారాలు అందిస్తున్నారని, వేదాంతం గ్రూప్‌తో చెన్నై ద్వారా ఒప్పందం కుదుర్చుకుని సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

## స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే భారీ కుట్ర భగ్నం

భారీ కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయని, ఈ క్రమంలో 14 రాష్ట్రాల్లో 200 మందికి పైగా నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు అమిత్ షా సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వివరాలను వెల్లడించారు. భద్రతా బలగాలు సమన్వయంతో చేపట్టిన ఆపరేషన్ల ద్వారా ఈ నెట్‌వర్క్‌ను ఛిన్నాభిన్నం చేసినట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదంపై నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న జీరో టాలరెన్స్ విధానానికి ఈ విజయమే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ఆగస్టు 12వ తేదీన దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లలో మొత్తం 253 మందిని అదుపులోకి తీసుకోగా, 200 మందికి పైగా నిందితులను అధికారికంగా అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు 80కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 62 మంది, హర్యానాలో 52, ఢిల్లీలో 51, పంజాబ్‌లో 44 మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి ఐఈడీలు, పాకిస్థాన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ముద్రలు కలిగిన గ్రెనేడ్లు, పిస్టళ్లు, మందుగుండు సామాగ్రితో పాటు గూఢచర్యం కోసం వినియోగించే రహస్య కెమెరాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. షాజాద్ భట్టి నెట్‌వర్క్, ప్రధానంగా గ్రెనేడ్, ఐఈడీలు, పెట్రోల్ బాంబు దాడులతో పాటు లక్షిత హత్యలకు కుట్ర పన్నుతున్నట్లు అధికారులు వివరించారు. పోలీసు స్టేషన్లు, రక్షణ సంస్థలు, మతపరమైన ప్రదేశాలపై నిఘా ఉంచేందుకు ఈ ముఠా స్థానికులకు భారీగా నగదు చెల్లించిందని ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

# "ఆడబిడ్డ భారం కాదు, భరోసా"

**- సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టే ప్రయత్నం - మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ - సంక్షేమ పథకాల నిర్వీర్యానికి కాంగ్రెస్ కుట్రలు**

ఖమ్మం, నేటి శుభోదయ : సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. పేదింటి ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా కల్పించే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న ఉదాసీనతకు నిదర్శనమని ఆయన అన్నారు. "ఆడబిడ్డ భారం కాదు, భరోసా" అనే భావనకు గత కేసీఆర్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూపం ఇచ్చిందని అన్నారు. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహం ఆర్థిక భారంగా మారకుండా అండగా నిలిచిన ఈ పథకాలను నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేసినా లేదా రద్దు చేసే ప్రయత్నాలు చేస్తే తెలంగాణ ఆడబిడ్డలు, వారి కుటుంబాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని పువ్వాడ హెచ్చరించారు. కల్యాణలక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని హైకోర్టు నాలుగుసార్లు గడువు ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డల



ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించలేకపోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలి

**-ప్రిన్సిపాల్ దుర్గావతి**

విజయవాడ, ఆగష్టు 17 నేటి శుభోదయ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, వాటి సంరక్షణ బాధ్యతను కూడా చేపట్టాలని శ్రీ దుర్గామల్లేశ్వర సిద్దార్ధ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ పి. వి. దుర్గావతి కోరారు. సోమవారం కళాశాల ఆవరణలో ఎన్. ఎస్. ఎస్,. హెచ్. డి. ఎఫ్ . సి. బ్యాంకు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన గో గ్రీన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కలుషిత వాతావరణం అరికట్టాలంటే తప్పనిసరిగా జామ, ఉసిరి, నేరేడు, నిమ్మ, సపోటా, మామిడి,పనస వంటి దాదాపు 40 రకాల మొక్కలు నాటాలని



విద్యార్థినులకు సూచించారు. ఈనాటి కార్యక్రమంలో సి.మధుసూదన్ అవధాని, ఉపాధ్యక్షుడు, .సరళ, టి. నాగరాణి, పి. శ్రీభారతి , ఎన్.ఎస్.ఎస్ కమిటీ సభ్యులు మరియు ఎన్.ఎస్.ఎస్ విద్యార్థినులు,హెచ్. డి. ఎఫ్. సి బ్యాంకు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వలివర్తిపాడులో అగ్ని ప్రమాదం.. పురిల్లు దగ్ధం



గుడివాడ, ఆగష్టు 17 నేటి శుభోదయ : విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గుడివాడ రూరల్ మండలం వలివర్తిపాడు గ్రామానికి చెందిన వృద్ధురాలు సాలి నాంచారమ్మ ఇంట్లో నిద్రిస్తుండగా షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఇంట్లో ఉన్న గ్యాస్ బండకు మంటలు అంటుకోవడంతో ఒక్కసారిగా మంటలు భారీగా వ్యాపించాయి. స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లోని సామగ్రి సైతం కాలిపోయింది. ఇల్లు నిర్మించుకునేందుకు రూపాయి రూపాయి కూడబెట్టుకున్న నగదు కొంత ఇంట్లో ఉందని, ఆ నగదు కూడా అగ్నికి ఆహుతైందని వృద్ధురాలు నాంచారమ్మ కన్నీరుమున్నీరుగా విలపించారు. ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో దిక్కుతోచని రూపాయి కూడబెట్టుకున్న నగదు కొంత ఇంట్లో ఉందని, స్థితిలో ఉన్న ఆమెను ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పర్యవేక్షణకు పంగనామాలు!

**విధులకు వేళాపాళా.. పర్యవేక్షణకు దిక్కేదీ?**



చిత్తూరు, ఆగష్టు 17,(నేటి శుభోదయ) : పుంగనూరు నియోజకవర్గంలోని రెండు మండల పరిషత్ కార్యాలయాల అధికారుల పనితీరుపై ప్రజల్లో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాల్లో అభివృద్ధి పనుల పర్యవేక్షణ కుంటుపడుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక అధికారి రోజుకు పరిమిత సమయమే కార్యాలయంలో ఉంటున్నారని, మరో అధికారి వారానికి మూడు రోజులు మాత్రమే విధులకు హాజరవుతున్నారని ప్రజలు చెబుతున్నారు. వీబీజీ రాంజీ పథకం అమలులో నిర్లక్ష్యంతో సిబ్బంది నుంచి లక్షల్లో రికవరీలు జరిగాయని, అయినా బాధ్యులపై చర్యలు లేకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. కలెక్టర్ ఆదేశించినప్పటికీ పంచా కార్యాలయాల్లో ఎన్నికల సెల్ ఏర్పాటు చేయకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనమని ప్రజలు పేర్కొంటున్నారు. తనిఖీలకు వెళ్లకపోయినా కారు అద్దె బిల్లులు చెల్లిస్తున్నారన్న ఆరోపణలపైనా చర్చ జరుగుతోంది. ఉన్నతాధికారలు ఈ రెండు మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి అధికారుల పనితీరును పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు

# ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ.. బడుగుల బాంధవుడు గౌతు లచ్చన్న

**-లచ్చన్న పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం -ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

విజయవాడ, ఆగష్టు 17 నేటి శుభోదయ : బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం అలుపెరగని పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కొనియాడారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సర్దార్ గౌతు లచ్చన్న రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు ఆయనకు ఘన నివాళు లర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడటమే కాకుండా, స్వాతంత్ర్యానంతరం బడుగు, బలహీన వర్గాలు, బీసీలు, రైతులు, కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం గౌతు లచ్చన్న చేసిన పోరాటాలు చిరస్మరణీయమని మంత్రి పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డగా ఈ ప్రాంతానికే కాకుండా రాష్ట్రానికి, దేశానికి ఆయన చేసిన సేవలు గర్వకారణమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడిన లచ్చన్న ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. బీసీలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలన్న లచ్చన్న ఆశయాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. బీసీలు అన్ని రంగాల్లో ఎదగాలంటే విద్య అత్యంత కీలకమని, ప్రతిభ ఉన్న విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తే వారు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనగాని సత్యప్రసాద్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గౌడ సామాజిక వర్గానికి చెందిన టెన్త్, ఇంటర్‌లో ప్రతిభ చాటిన 125 మంది విద్యార్థులకు రూ.25 లక్షల నగదు పురస్కారాలు అందించడం అభినందనీయమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రతిభను గుర్తించి విద్యార్థులను ప్రోత్సహించడం అంటే వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమేనని



పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదిగి కుటుంబానికి, సమాజానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు మంత్రి అచ్చెన్నాయుడు నగదు పురస్కారాలను అందజేసి అభినందించారు. బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేసిన సర్దార్ గౌతు లచ్చన్న పోరాట స్ఫూర్తిని కొనసాగించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి. ఆయన ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# విద్యాభివృద్ధికి ,ప్రజా సంక్షేమానికి పల్లె ఉమా సేవలు మరువలేనివి

**-పల్లె ఉమా వ్యక్తి కాదు... ఒక శక్తి -జయంతి సందర్భంగా పల్లె ఉమా ఘాట్ వద్ద పల్లె కుటుంబ సభ్యుల ఘన నివాళులు**





అనంతపురం బ్యూరో ఆగష్టు 17 నేటి శుభోదయ : ప్రజా సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం పల్లె ఉమా గారి చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. పల్లె ఉమా ఒక వ్యక్తి కాదని, ఒక శక్తి అని కొనియాడారు. పల్లె ఉమా జయంతి సందర్భంగా సోమవారం రాప్తాడు మండలం ప్రసన్నాయనపల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో ఉన్న కీ శే.పల్లె ఉమా ఘాట్ వద్ద పల్లె కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి, కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, ఆయన సతీమణి సౌభాగ్య రాణి, మనుమడు వియాన్, మనుమరాలు వన్షా తదితరులు పల్లె ఉమా ఘాట్ వద్ద పుష్పాంజలితదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె ఉమా విద్యారంగానికి అందించిన సేవలను, సమాజ సేవ పట్ల ఆమెకు ఉన్న అంకితభావాన్ని పలువురు స్మరించుకున్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ విద్యాభివృద్ధి, సామాజిక సేవ ఘటించి ఆమె సేవలను స్మరించుకున్నారు. అనంతరం పల్లె ఉమా జయంతిని పురస్కరించుకుని అనంతపురం ఆలమూరు రోడ్డులోని పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి పల్లె కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు, కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాళ్లు సుబ్బారావు, మన్మథేశ్వర్ రెడ్డి ,బండి రమేష్ బాబు, సంతోష్ కుమార్ రెడ్డి, నటశేఖర్ , వైభవ్ ,రఘు ,మనోహర్ రెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, రఘునాథ్ రెడ్డి , కళాశాల పల్లె ఉమా జయంతి సందర్భంగా సోమవారం రాప్తాడు మండలం ప్రసన్నాయనపల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో ఉన్న కీ శే.పల్లె ఉమా ఘాట్ వద్ద పల్లె కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె ఉమా విద్యారంగానికి అందించిన సేవలను, సమాజ సేవ పట్ల ఆమెకు ఉన్న అంకితభావాన్ని పలువురు స్మరించుకున్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ విద్యాభివృద్ధి, సామాజిక సేం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి, ఆయన సతీమణి సౌభాగ్య రాణి, వియాన్, స్మరించుకున్నారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె ఉమా విద్యారంగానికి అందించిన సేవలను, సమాజ సేవ పట్ల ఆమెకు ఉన్న అంకితభావాన్ని పలువురు స్మరించుకున్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ విద్యాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని పల్లె కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.

# గుడివాడ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో గణపతి నవరాత్రి ఉత్సవ రాట ప్రతిష్ట





గుడివాడ, ఆగష్టు 27 నేటి శుభోదయ: గణపతి నవరాత్రి మహోత్సవాలు సెప్టెంబర్ 14 నుంచి 22వ తేదీ వరకు జరుగుతాయని,23న వారి నిమజ్జన ఊరేగింపు,అక్టోబర్ 4న మహా అన్న సమారాధన నిర్వహిస్తామని విగ్నేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ శాయన రాజేష్, ఈ. ఓ. యార్లగడ్డ వాసులు తెలిపారు. సోమవారం స్థానిక మెయిన్ రోడ్డులోని విగ్నేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించనున్న గణపతి నవరాత్రి మహోత్సవాల ఉత్సవ రాటప్రతిష్ట వేదపండితుల మంత్రో చ్చారణ ల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ వేడుకల్లో భక్తులందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం బూరగడ్డ శ్రీకాంత్, యలవర్తి, శ్రీకాంత్, లింగం ప్రసాద్ లు మాట్లాడుతూ గుడివాడలోనే కాకుండా పరిసర ప్రాంతాల్లో ఎంతో ప్రసిద్ధ గాంచిన ప్రాచీనమైన శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో దశాబ్దాలుగా స్వామి వారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయన్నారు. ఉత్సవ వేడుకలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో గుడివాడ నుండే కాకుండా పరిసర ప్రాంతాల నుండి పెద్ద కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు యర్రపోతూ అర్జున్, భక్తులు సాయన గాంధీ, రెడ్డి షణ్ముఖ, ఆలయ ధర్మకర్తల కమిటీ సభ్యులు , లోయ వాసు, పంచుమర్తి, ముళ్ళపూడి రమణమూర్తి, విక్కుర్తి పోతురాజు, వీరమాచినేని శైలజ, చాపరాల విజయలక్ష్మి, నిమజ్జన ఊరేగింపు,అక్టోబర్ 4న మహా అన్న సమారాధన నిర్వహిస్తామని విగ్నేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ శాయన రాజేష్, ఈ. ఓ. యార్లగడ్డ వాసులు తెలిపారు. సోమవారం స్థానిక మెయిన్ రోడ్డులోని విగ్నేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించనున్న గణపతి నవరాత్రి మహోత్సవాల వారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయన్నారు. ఉత్సవ వేడుకలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో గుడివాడ నుండే కాకుండా పరిసర ప్రాంతాల కమిటీ సభ్యులు , లోయ వాసు, పంచమరిఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు యర్రపోతూ అర్జున్, భక్తులు సాయన గాంధీ, రెడ్డి షణ్ముఖ, ఆలయ ధర్మకర్తల కమిటీ సభ్యులు , లోయ వాసు, పంచుమర్తి, ముళ్ళపూడి రమణమూర్తి, విక్కుర్తి పోతురాజు, వీరమాచినేని శైలజ, చాపరాల విజయలక్ష్మి, సోసుపల్లి శారద, గొంతుపుల్లి కనకదుర్గ, గణపతి శాస్త్రి,పలువురు భక్తులు పాల్గొన్నారు.,ఉత్సవ రాటప్రతిష్ట వేదపండితుల మంత్రో చ్చారణ ల మధ్య పూజా కార్యక్రమాలు ‍రూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ర్తి, విక్కుర్తి పోతురాజు, వీరమాచినేని శైలజ, చాపరాల విజయలక్ష్మి, సోసుపల్లి శారద, గొంతుపుల్లి కనకదుర్గ, గణపతి శాస్త్రి,పలువురు భక్తులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# దేవాదాయ శాఖ మంత్రి

విజయవాడ, ఆగస్టు 17 (నేటి శుభోదయ):- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ని సోమవారం ఉదయం దేవస్థానం ఈవో వికె శీనానాయక్ మర్యాదపూర్వకంగా కలిసి, ఆలయం అభివృద్ధి పనులు వివరించారు. దేవస్థానం స్థానాచార్య శివ ప్రసాద్ శర్మ, వేద పండితులు, అర్చకులు మంత్రి కి శ్రీ కనకదుర్గమ్మ వారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదాలను అందజేసి, వేద పండితులు వేదాశీర్వచనం అందజేసారు. భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, సామాన్య భక్తునికి జగన్మాత శ్రీ కనకదుర్గ



అమ్మవారి సత్వర దర్శనం అయ్యేలా చూడాలని, ప్రణాళికాబద్ధంగా దసరా ఏర్పాట్లు ఉండాలని మంత్రి ఆదేశించినట్లు ఈవో శీనా నాయక్ తెలిపారు.

# ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో పరిష్కరించాలి వియంసి కమిషనర్ ధ్యానచంద్ర




విజయవాడ, ఆగస్టు 17 (నేటి శుభోదయ): ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో స్వీకరించి, క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. సోమవారం ఉదయం వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కమిషనర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాలను కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గతంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల పరిష్కార పురోగతిని శాఖాధిపతులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యకు మూల కారణాలను గుర్తించి పరిష్కారం చూపాలని సూచించారు. మున్సిపల్ సేవల కోసం అందుబాటులో ఉన్న "పురమిత్ర" యాప్‌లో నమోదవుతున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని కమిషనర్ సూచించారు. ఒక శాఖకు సంబంధించిన ఫిర్యాదును మరో శాఖకు బదిలీ చేస్తూ కాలయాపన చేయకుండా, అవసరమైన చోట శాఖల మధ్య సమన్వయం చేసుకుని సమస్యను పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఎంతో కీలకమని పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 14 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో పట్టణ ప్రణాళిక శాఖకు సంబంధించి అక్రమ నిర్మాణాలు, రోడ్ల ఆక్రమణలకు సంబంధించిన 4 ఫిర్యాదులు, ఇంజనీరింగ్ శాఖకు 5, పబ్లిక్ హెల్త్ శాఖకు 1, రెవెన్యూ శాఖకు 1, ఎస్టేట్ శాఖకు 1, మాపింగ్ 1, వీధి వ్యాపారస్తుల 1 ఫిర్యాదు అందినట్లు కమిషనర్‌కు వివరించారు. ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు స్వయంగా పరిశీలించి, సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. తాత్కాలిక చర్యలతో సమస్యను ముగించకుండా, అదే సమస్య తిరిగి పునరావృతం కాకుండా అవసరమైన శాశ్వత చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను కేవలం దరఖాస్తులుగా కాకుండా, నగర పాలనను మరింత మెరుగుపరిచేందుకు వచ్చిన సూచనలుగా పరిగణించాలని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పనితీరుతో విధులు నిర్వహించాలని కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఏ. రవీంద్రరావు, కె. శకుంతల, చీఫ్ ఇంజనీర్ సత్యకుమారి, పర్యవేక్షణ ఇంజనీర్లు చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, జె.డి. అమృత్, బి. చిన్నపరెడ్డి, బయాలజిస్ట్ సూర్యకుమార్ నాయక్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నడికట్ల ఘనత ఆనంద్‌కు వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర అభినందనలు

విజయవాడ, ఆగస్టు 17 (నేటి శుభోదయ):- రోలర్ స్కేటింగ్ క్రీడలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని నడికట్ల ఘనత ఆనంద్‌ను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం తమ చాంబర్లో అభినందించారు. చిన్న వయసులోనే జోనల్, రీజినల్ స్థాయి పోటీల్లో పలు పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని తెలిపారు. అండర్-14 బాలికల విభాగంలో నడికట్ల ఘనత ఆనంద్ రావులపాలెంలో నిర్వహించిన జోనల్ స్థాయి పోటీల్లో రోడ్ రేస్‌లో బంగారు పతకం, రింక్-2 రేస్‌లో బంగారు పతకం సాధించారు. అనంతరం రీజినల్ స్థాయి పోటీల్లో రోడ్ రేస్‌లో వెండి పతకం, రింక్ విభాగంలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా అండర్-11 బాలుర విభాగంలో నడికట్ల బ్లెస్సన్ ఆనంద్ జోనల్ స్థాయి పోటీల్లో రింక్-1 రేస్‌లో బంగారు పతకం, రోడ్ రేస్‌లో బంగారు పతకం సాధించారు. రీజినల్ స్థాయి పోటీల్లో రోడ్



రేస్‌లో వెండి పతకం సాధించారు. విద్యార్థుల ప్రతిభను అభినందించిన కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, క్రీడల్లో రాణించడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెంపొందుతాయని తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయవాడ నగరానికి, వీఎంసీకి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు, తల్లిదండ్రులను కూడా కమిషనర్ అభినందించారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి : వియంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, ఆగస్టు 17 (నేటి శుభోదయ):- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం నగర పర్యటనలో భాగంగా బందర్ రోడ్, బెంజ్ సర్కిల్, పిన్నమనేని క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య రోడ్లు, ఫుట్‌పాత్‌ల నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్‌చార్జ్ గోపాల నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇన్‌చార్జ్ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# APUWJ 70 వసంతాల వేడుకల లో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాద్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా




విజయవాడ, ఆగస్టు 17 (నేటి శుభోదయ):- ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఞ్యాఖఔజీ) 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవాడ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ వద్ద ఞ్యాఖఔజీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ ఆవిర్భావ దినోత్సవ సభకు ముఖ్య అతిథులుగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఞ్యాఖఔజీ 70 వసంతాల నూతన లోగో, సావనీర్‌ను ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే బొండా ఉమా, ఇండియన్ యూనియన్ జర్నలిస్టు ప్రతినిధులు సిన్హా, సుబ్బారావు ఆవిష్కరించారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, హత్యలు లేదా ప్రమాదాల్లో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థిక సాయం అందించాలని ఞ్యాఖఔజీ ప్రతినిధులు కోరారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు, రైలు ప్రయాణాల్లో సబ్సిడీ, ఇళ్ల సమస్యల పరిష్కారం, జర్నలిస్టుల పదవీ విరమణ వయసును 58 నుంచి 65 సంవత్సరాలకు పెంపు, రూ.10 లక్షల ప్రమాద బీమా వంటి అంశాలపై ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బొండా ఉమా కు వినతిపత్రాలు అందజేశారు. 80 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్న వెంటనే ఞ్యాఖఔజీ 70 వసంతాల సంబరాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిజానికి విజయవాడతో ప్రత్యేక అనుబంధం ఉందని, ఆంధ్రపత్రిక ద్వారా విజయవాడ గడ్డపై జర్నలిజం బలమైన పునాదులు వేసుకుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం విలువలతో కూడిన జర్నలిజం క్రమంగా తగ్గిపోతోందని, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా విస్తరణతో వార్తలు వేగంగా ప్రజలకు చేరుతున్నప్పటికీ, వేగం కోసం అసత్యాలకు చోటు కల్పించకూడదన్నారు. గతంలో వార్తలు రాసే ముందు సంబంధిత వ్యక్తుల వివరణ తీసుకునే సంప్రదాయం ఉండేదని, ఇప్పుడు అది తగ్గిపోవడం ఆందోళనకరమన్నారు. నిజం కంటే అబద్ధం వేగంగా వ్యాపిస్తున్న పరిస్థితుల్లో జర్నలిస్టులు వాస్తవాలను నిర్ధారించుకుని నాణ్యమైన వార్తలను ప్రజలకు అందించాలని కోరారు. వార్తల కంటే వివాదాలకు ప్రాధాన్యత పెరగడం సమాజానికి మంచిది కాదని, ప్రజలకు ఉపయోగపడే వాస్తవాధారిత జర్నలిజానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జర్నలిస్టులకు తాము ఎల్లప్పుడూ గౌరవం ఇస్తామని, బాధ్యతాయుతమైన జర్నలిజాన్ని కొనసాగించాలని కోరారు. తమ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా మీడియాకు ఎంతో ప్రాధాన్యత ఇస్తారని ఎంపీ శివనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఞ్యాఖఔజీ ప్రతినిధులు, జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు. బుద్ధా వెంకన్న



విజయవాడ, ఆగస్టు 17 (నేటి శుభోదయ):- పశ్చిమ లోని 53 వ డివిజన్ అధ్యక్షురాలు ఎన్. విజయలక్ష్మి ఆధ్వర్యంలో లో నిర్వహించిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జి బుద్ధా వెంకన్న మాట్లాడుతూ రెండేళ్ల కూటమి పాలనలో ప్రతి ఒక్కరూ ఎంతో సంతోషంగా ఉన్నారని, పర్యటనలో ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. చేపల మార్కెట్‌లో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలను మెరుగుపరిచి, వ్యాపారులకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు, వ్యాపారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని బుద్ధా వెంకన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో

మాజీ కార్పొరేటర్ మహాదేవ్ అప్పాజీ, మారుపిళ్ళ కేదారేశ్వరి, సోలంకి రాజు, పులి చేరి రమేష్, రేకపల్లి శ్రీను, క్లస్టర్ సయ్యద్ కరీముల్లా, క్లో క్లస్టర్ దేవద రమేష్, కుంచుము శ్రీనివాస్ రావు, కె. పార్వతి, దుర్గ, నారాయణ, అశోక్, కుమార్, బొలిశెట్టి సుధాకర్, పిసా పాణి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టళ్ల బలోపేతానికి చర్యలు తీసుకోవాలి

అనంత పురం బ్యూరో ఆగస్టు 17 నేటి శుభోదయ

బీసీ విద్యార్థుల విద్యాభివృద్ధి, వారికి మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. బీసీ హాస్టళ్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసే అవకాశాలను పరిశీలించాలనీ పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర కోరారు. విజయవాడ లోని అమరావతిలో జరుగుతున్న 16 వ శాసన సభ సమావేశాల సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సత్యసాయి జిల్లా లో బీసీ సంక్షేమ హాస్టల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, బీసీ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం ద్వారా అమలు చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేకంగా ప్రస్తావించారు. బీసీ విద్యార్థుల డిమాండ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వసతి సౌకర్యాల కొరత ఉన్న నేపథ్యంలో, తక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న బీసీ హాస్టళ్లను అవసరమున్న ప్రాంతాలకు అనుసంధానం చేసి బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చే అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10వ తరగతి చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు నీట్, ఐఐటీ వంటి పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా నాణ్యమైన ఆన్‌లైన్ కోచింగ్ అందించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, నిపుణులతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. అలాగే మనబడి మన భవిష్యత్తు పథకం కింద 2014 -2019 హయంలో అప్పటి టిడిపి ప్రభుత్వంలో సుమారు రూ.75 లక్షలతో బుక్కపట్నంలో ఎంజేపీ పాఠశాల నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఆ తక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న బీసీ హాస్టళ్లను




అవసరమున్న ప్రాంతాలకు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసే అవకాశాలను పరిశీలించాలనీ పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర కోరారు. విజయవాడ లోని అమరావతిలో జరుగుతున్న 16 వ శాసన అనుసంధానం చేసి బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చే అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10వ తరగతి చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు నీట్, ఐఐటీ వంటి పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా నాణ్యమైన ఆన్‌లైన్ కోచింగ్ అందించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, నిపుణులతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. అలాగే మనబడి మన భవిష్యత్తు పథకం చేయాలని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా బీసీ బాలికల వసతి గృహాల్లో శానిటరీ న్యాపికిన్స్ డిస్పోజల్స్ కోసం ఇన్స్యూరెటర్ ఏర్పాటు చేసే అవకాశం ప్రభుత్వానికి ఉందా అని అసెంబ్లీ ద్వారా పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సంబంధిత మంత్రిని కోరారు. బీసీ విద్యార్థులకు మెరుగైన విద్య, వసతి, పోటీ పరీక్షల శిక్షణ అందించడం ద్వారా వారు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల్లో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

# యాడికిలో 'ఇంటింటికీ టీడీపీ' ప్రచారం

యాడికి ఆగస్టు 17 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని హరిజనవాడ వీధిలో తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు అరుణమ్మ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రభుత్వ సేవలను ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు.అలాగే ప్రభుత్వం చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు, విద్య, వైద్య రంగాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ప్రజలతో



నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 86వ బూత్ ఇన్చార్జ్ పత్తికొండ బాలు, నాయకులు తిరుమలేష్, యువరాజు, శివకోటి, నాగరాజు తదితర స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో చిన్నారి విహానా పుట్టినరోజు వేడుకలు: వృద్ధులకు అన్నదానం



యాడికి ఆగస్టు 17 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలోని రాయలచెరువు గ్రామంలో గల లీలావతి వృద్ధాశ్రమంలో చిన్నారి విహానా జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారి విహానా తల్లిదండ్రులు సాంబశివుడు--మంజుల దంపతులు ఆశ్రమ వృద్ధుల నడుమ తమ కుమార్తె పుట్టినరోజును జరుపుకొని, వారికి స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్భాటాలకు దూరంగా సేవా దృక్పథంతో వృద్ధుల మధ్య ఈ వేడుకను జరుపుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని పెంపొందించుకుని తమకు తోచిన రీతిలో సాయపడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆశ్రమ వృద్ధులు చిన్నారి విహానా నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం రైతుల సాగునీటి సమస్యపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు




అమరావతి, గన్నవరం, ఆగష్టు 17 నేటి శుభోదయ : కృష్ణా డెల్టాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల ప్రభావం గన్నవరం నియోజకవర్గంపైనా ఉందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించాల్సిన సమయంలో వైసీపీ నాయకులు ఈ అంశాన్ని తన నీచ రాజకీయాలకు వాడుకోవడం సరికాదని అసెంబ్లీలో స్పష్టం చేశారు. పట్టిసీమ నీరు గన్నవరం నియోజకవర్గం మీదుగా విజయవాడకు వెళ్లి, అక్కడి నుంచి ఏలూరు కాలువ ద్వారా తిరిగి గన్నవరం ప్రాంతానికి రావాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఎన్నికలు ముగిసిన అనంతరం ఓటమి చెందిన వైసీపీ నాయకుడు గతంలో ఏర్పాటు చేసిన మోటార్లను తొలగించారని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా మోటార్ల ఏర్పాటుకు తన సొంత నిధులతో సుమారు రూ.2 కోట్లు ఖర్చు చేసినట్లు గుర్తు చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో సాగునీటి సమస్యను రాజకీయంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. పోలవరం నుంచి 137.6 కిలోమీటర్ల వద్ద ఏలూరు కాలువకు అనుసంధానం చేయాలని తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే కోరినట్లు యార్లగడ్డ తెలిపారు. ఇందుకోసం రూ.38 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. ఏలూరు కాలువ పరిధిలోని సుమారు 80 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు ఈ పనులు ఉపయోగపడతాయని, ఏలూరు, దెందులూరు ప్రాంతాల రైతులకు కూడా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఎనికేపాడు వద్ద యూటీ నిర్మాణానికి మరో రూ.36 కోట్లు కేటాయించి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ రెండు పనులకు గాను మొత్తం రూ.74 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం 5 వేల క్యూసెక్కుల నీటిని తరలించే సామర్థ్యం ఉందని, భవిష్యత్తులో దానిని 25 వేల క్యూసెక్కులకు పెంచే అవకాశం ఉందని యార్లగడ్డ చెప్పారు. తద్వారా సుమారు 80 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు అవకాశం ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో ఆరుతడి పంటలు సాగు చేయడంపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. గన్నవరం నియోజకవర్గం పూర్తిగా ఆరుతడి పంటలపై ఆధారపడే ప్రాంతం కాదని, రైతుల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని నీటిపారుదల, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పని చేసి పంటల బీమా విషయంలో తగిన అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

# ఈనెల 22న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన





అనంతపురం బ్యూరో ఆగస్టు 17 : నేటి శుభోదయ ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు, సిద్దరాంపురం గ్రామాల పరిధిలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి స్థల పరిశీలన చేశారు. సోమవారం బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడులోని డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ ల వద్ద మరియు సిద్దరాంపురం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల, పరిసర ప్రాంతాలను, ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల జనాభా, ఇళ్ల వివరాలు, ఆయా పంచాయతీలలో ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్లు, స్వచ్ఛ రథంలు, రోజు చెత్త సేకరణ, కమ్యూనిటీ సోక్ పిట్లు, మ్యాజిక్ డ్రైన్స్, కంపోస్ట్ పిట్లు, కిచెన్ గార్డెన్, స్వచ్ఛంధ్ర కింద క్లీనింగ్ యక్టివిటీలు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఆయా ప్రాంతాల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది, హెలీప్యాడ్ ఏర్పాటు, సభా కార్యక్రమం కోసం అవసరమైన స్థలం కోసం పలుచోట్ల పర్యటించి పలు వివరాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఆయా భూములకు సంబంధించి జియో కోఆర్డినేట్స్, సరిహద్దులు, ఇతర వివరాలకు సంబంధించి వెంటనే నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు, తహసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో సాల్మన్, అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపల్ సునీత, ఆయా శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 20 ఏళ్లుగా జిల్లా అధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులుగా చెప్పుకునే వారు కురుబ లకు ఏమి చేశారు

అనంత పురం ఆగస్టు 17 నేటి శుభోదయ :ఒకే కులం ఒకే సంఘం ఇవాళ గుర్తొచ్చిందా మీ అందరికీ గత 20 ఏళ్ల నుంచి ఎంతోమంది మేము రాష్ట్ర అధ్యక్షులము మేము జిల్లా అధ్యక్షులను అంటూ ఈ రాష్ట్రంలో గాని ఈ జిల్లాలలో గాని మేమే అసలైన కురుబ కులానికి వారసులము అధ్యక్షులము అంటూ ఇన్ని రోజులు చెప్పుకుంటూ తిరుగుతున్న నాయకులకు ఒకటే చెబుతున్నాం. మీరు సంఘంలో గాని రాష్ట్రంలో గాని మీరు ఏమి సాధించారు .అందరికీ తెలుసు తెలియకపోతే తెలియజేసి మీరు చేసిన పనులు ఏమైనా ఉంటే చెప్పండి లేదంటే సైలెంట్ గా ఉండండి. అంతేగాని మేము చెప్పిన వాళ్లే సంఘం అధ్యక్షులుగా ఉండాలి అని కొంతమంది ఆడిస్తున్న ఆటలో కొంతమంది బలి అవుతున్నారు. బాగా ఆలోచన చేయండి. గత 30 ఏళ్ల నుంచి జిల్లా అధ్యక్షులుగా ఉన్న అటువంటి వాళ్లే రాష్ట్ర అధ్యక్షులుగా చెప్పుకుంటూ తిరుగుతూ మేము చెప్పిందే వేదం మేము చెప్పిందే శాసనం అంటూ ఈమధ్య కొంతమంది కొత్త స్లొగన్స్ తెచ్చారు. ఎందుకు తెచ్చారంటే ఉంటే మేమే ఉండాలి లేదంటే మాకు సంబంధించిన వాళ్లే ఉండాలి మా వారసులు ఉండాలని ఆలోచన తప్ప కులానికి ఏదైనా చేద్దామని ఆలోచన లేదు. ఒకే కులం ఒకే సంఘం అనే నినాదం అవాస్తవం. కులంలో మా ప్రాబల్యం తగ్గింది దీనిని ఏ విధంగా అయినా డైవర్ట్ చేసి డిస్టర్బ్ చేసి ఏప్రిల్ 5వ తారీఖున పార్టీలకకు అతీతంగా కర్నూల్ లో వేల మందితో ఎన్నుకున్న రాష్ట్ర కమిటీ అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే మల్లికార్జున ఆధ్వర్యంలో రాష్ట్ర కురుబ యువజన కమిటీలు అలాగే జిల్లా కమిటీలు అయితేనేమి నియోజకవర్గం కమిటీలు అయితేనేమి మండల కమిటీలు అయితేనేమి ఈ రాయలసీమలో ఉన్నటువంటి అన్ని జిల్లాలలో దాదాపుగా కమిటీలు వేశారు. కోస్తా ఏరియాలో ఉన్నటువంటి మన కురుబ బాంధవులు ఉన్నటువంటి జిల్లాలలో కూడా దాదాపుగా అన్ని కమిటీలు పూర్తి అయ్యాయి. అదేవిధంగా రాష్ట్ర కమిటీ సూచనల మేరకు మొన్న జరిగిన ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో విద్యార్థులకు ప్రోత్సాహ నగదు బహుమతులు దాదాపుగా 70 లక్షల రూపాయలు రాష్ట్ర మంత్రివర్యులు ఎస్ సవితమ్మక్క క్రీస్తు శేషులు ఎస్ రామచంద్ర రెడ్డి జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహాలు ఇవ్వడంలో రాష్ట్ర కురుబ సంఘం కమిటీ అలాగే రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే మల్లికార్జున రాష్ట్ర మంత్రి ని అడిగి మనం కూడా మన మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు ఇస్తే బాగుంటుందని చెప్పిన వెంటనే ఇంటర్ విద్యార్థులకు 105 మందికి ఒక్కొక్కరికి 50వేల రూపాయలు చొప్పున అలాగే టెన్త్ విద్యార్థులకు విద్యార్థులకు 25 వేల రూపాయలు చొప్పున దాదాపుగా 70 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా విజయవాడ నడిబొడ్డున తాడేపల్లిలో 80 సెంట్లు భూమిని కనక భవనం కోసం కావాలని లేదంటే మాకు సంబంధించిన వాళ్లే ఉండాలి మా వారసులు ఉండాలని ఆలోచన తప్ప కులానికి ఏదైనా చేద్దామని ఆలోచన లేదు. ఒకే కులం ఒకే సంఘం అనే నినాదం అవాస్తవం. కులంలో మా ప్రాబల్యం తగ్గింది దీనిని ఏ విధంగా అయినా డైవర్ట్ చేసి డిస్టర్బ్ చేసి ఏప్రిల్ 5వ తారీఖున పార్టీలకకు అతీతంగా కర్నూల్ లో వేల మందితో ఎన్నుకున్న రాష్ట్ర కమిటీ అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే మల్లికార్జున ఆధ్వర్యంలో రాష్ట్ర కురుబ యువజన కమిటీలు అలాగే జిల్లా కమిటీలు అయితేనేమి నియోజకవర్గం కమిటీలు అయితేనేమి మండల కమిటీలు అయితేనేమి ఈ రాయలసీమలో ఉన్నటువంటి అన్ని జిల్లాలలో దాదాపుగా కమిటీలు వేశారు. కోస్తా ఏరియాలో ఉన్నటువంటి మన కురుబ బాంధవులు ఉన్నటువంటి జిల్లాలలో కూడా దాదాపుగా అన్ని కమిటీలు పూర్తి అయ్యాయి. అదేవిధంగా రాష్ట్ర కమిటీ సూచనల మేరకు మొన్న జరిగిన ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో విద్యార్థులకు ప్రోత్సాహ నగదు బహుమతులు దాదాపుగా 70 లక్షల రూపాయలు రాష్ట్ర మంత్రివర్యులు ఎస్ సవితమ్మక్క క్రీస్తు శేషులు ఎస్ రామచంద్ర రెడ్డి జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహాలు ఇవ్వడంలో రాష్ట్ర కురుబ సంఘం కమిటీ అలాగే రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే మల్లికార్జున రాష్ట్ర మంత్రి ని అడిగి మనం కూడా మన మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు ఇస్తే బాగుంటుందని చెప్పిన వెంటనే ఇంటర్ విద్యార్థులకు 105 మందికి ఒక్కొక్కరికి 50వేల రూపాయలు చొప్పున అలాగే టెన్త్ విద్యార్థులకు విద్యార్థులకు 25 వేల రూపాయలు చొప్పున దాదాపుగా 70 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా విజయవాడ నడిబొడ్డున తాడేపల్లిలో 80 సెంట్లు భూమిని కనక భవనం కోసం కావాలని కోరిన వెంటనే స్థలం కూడా కేటాయించడం జరిగింది. ఆ భవనం నిర్మించడానికి కోస్తా ఏరియాకి సంబంధించిన మన కుల బాంధవులు రాష్ట్ర కమిటీ లో ఉన్నటువంటి నాయకులు 18 మంది ఒక్కొక్కరు మూడు లక్షల రూపాయలు విరాళాలు ఇవ్వడం జరిగింది. కోరిన వెంటనే స్థలం కూడా కేటాయించడం జరిగింది. ఆ భవనం నిర్మించడానికి కోస్తా ఏరియాకి సంబంధించిన మన కుల బాంధవులు రాష్ట్ర కమిటీ లో ఉన్నటువంటి నాయకుల బాంధవుడు పారిశ్రామికవేత్త వలిగండ్ల రెడ్డప్ప 11 లక్షన్ కురుబ కులస్తులకు కేటాయించాలని కోరడమైనది. నవంబర్లో జరిగే కనకదాసు జయంతి నాటికి గుడికట్ల పూజారులకు గౌరవ వేతనం అందించే విధంగా రాష్ట్ర మంత్రివర్యులు కృషి చేస్తున్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ టీటీడీ బోర్డు మెంబర్ సాధించడానికి ఈ రాష్ట్ర సంఘం ముందుకు వెళుతుంది అని తెలియజేస్తున్నాం. అదేవిధంగా ఈ రాష్ట్ర కమిటీ సంపూర్ణంగా మూడు సంవత్సరాలు దిగ్విజయంగా సంపూర్ణంగా కాలపరిమితి వరకు కొనసాగుతుందని తెలియజేస్తున్నాం.

# యస్.బి.ఐ.టి లో ఘనంగా ఓరియన్‌టేషన్ ప్రోగ్రాం






ఖమ్మం, నేటి శుభోదయ : గురువులను, తల్లిదండ్రులను గౌరవించటం విద్యార్థులు అలవరుచకోవాలని పద్మశ్రీ పురస్కార గ్రహీత, మహాసహస్ర అవధాని గరికపాటి నరసింహారావు తెలిపారు. సోమవారం స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో నిర్వహించిన మొదటి సంవత్సర విద్యార్థుల ఓరియంటేషన్ ప్రోగ్రాంలో విశిష్ట అతిధిగా పాల్గొన్న గరికపాటి తల్లిదండ్రులు మరియు గురువుల ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థులు ఫోన్లు, టెలివిజన్ వంటి వ్యాపకాలు మాని వారంలో 2 రోజులు డిజిటల్ ఉపవాసం అలవర్చుకోవడం ద్వారా విద్యపై దృష్టిని కేంద్రీకరించగలమని వెల్లడించారు. మోయలేని భారం వల్లనే ఒత్తిడి పెరుగుతుందన్నారు. గురువులతో చర్చించడంతో ఎలాంటి ఒత్తిడినైనా జయించవచ్చని వారు తెలిపారు. విద్యను అభ్యసిస్తూనే దేశ అభివృద్ధి గురించి ఆలోచించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గరికపాటి విద్యార్థులతో ముఖాముఖి చర్చించి వారితో ప్రశ్నోత్తరాలలో పాల్గొన్నారు. మన దేశంలో ఏటా 15 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేస్తుండగా కేవలం 1.5 లక్షల మంది మాత్రమే ఉద్యోగాలు పొందుతున్నారని మిగిలిన వారు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని, ఈ పరిణామాలకు అనుగుణంగా మా విద్యార్థులకు కోడింగ్, రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ మొదలగు శిక్షణా కార్యక్రమాలను, ఇంటర్న్‌షిప్స్, ఫస్ట్ ఇయర్ నుంచే నిర్వహిస్తున్నామని తద్వార బహుళజాతి కంపెనీలలో అత్యధిక ప్లేస్‌మెంట్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రుల తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, హెచ్.ఒ.డిలు, డాక్టర్ కె. అమిత్ భిందాజ్, డాక్టర్ టి. చరణ్ సింగ్, డాక్టర్ కె. స్ఫూర్తి, డాక్టర్ యమ్. సుప్రియ మీనన్, డాక్టర్ యమ్. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రి భూ వ్యవహారంలో 4 మంది ఉద్యోగుల సస్పెన్షన్..



అనంతపురం బ్యూరో ఆగస్టు 17 నేటి శుభోదయ తాడిపత్రి మండలం, తాడిపత్రి గ్రామంలోని సర్వే నం.770-జు2లోనిఎా.2.40 సెంట్ల భూమిని రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22-ఎ(1)(ఎ) నిషేధిత ఆస్తుల జాబితా నుంచి తొలగించేందుకు జరిగిన ప్రక్రియపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమగ్రంగా రికార్డులను పరిశీలించారు. రికార్డుల పరిశీలనలో భాగంగా ల్యాండ్ సీలింగ్ రిజిస్టర్ లోని నమోదులో మార్పులు జరిగినట్లు కనిపించడం, తహసీల్దార్ కార్యాలయంలో ల్యాండ్ సీలింగ్ రిజిస్టర్ లో 17, 18 పేజీలు కనిపించకపోవడం, 1-బీ రిజిస్టర్ అడంగల్ లో డి.పట్టా (ప్ర.జ.)గా నమోదు ఉండటం, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లో "సీలింగ్ ల్యాండ్" ప్రస్తావన ఉండటం, అలాగే ఆర్డీఓ కార్యాలయంలోని ల్యాండ్ సీలింగ్ రిజిస్టర్ లో జ.జ.బీ.శీ.2963/75 తాడిపత్రి కింద సర్వే నంబర్ 770-జు2, ఎా.2.40 సెంట్లకు సంబంధించిన నమోదు ఉండటం వంటి అంశాలు గుర్తించబడ్డాయి.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు భూ రికార్డులను సక్రమంగా పరిశీలించకపోవడం, అవసరమైన విచారణ/ధృవీకరణ చేయకపోవడం, రికార్డుల్లోని వ్యత్యాసాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాకపోవడం మరియు విధి నిర్వహణలో తగిన జాగ్రత్తలు పాటించకపోవడం వంటి అభియోగాలపై నిబంధనల ప్రకారం శాఖాపరమైన చర్యలు చేపట్టారు 4 మంది ఉద్యోగుల సస్పెన్షన్..: తాడిపత్రి అప్పటి తహసీల్దార్ (ఫ్రీూజ) ప్రస్తుతం డిప్యూటీ తహసీల్దార్ జి.సోమశేఖర్ సంబంధిత రెవెన్యూ, ల్యాండ్ సీలింగ్ రికార్డులను పూర్తిగా పరిశీలించకుండా ప్రతిపాదన సమర్పించడం, రికార్డుల్లోని ముఖ్యమైన వ్యత్యాసాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాకపోవడం, తదితర అభియోగాలపై సస్పెన్షన్తో పాటు ఛార్జ్ మెమో జారీ చేశారు.మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి.ఈశ్వర్ రెడ్డి అవసరమైన విచారణ నివేదిక సమర్పించకపోవడం, సంబంధిత రెవెన్యూ మరియు ల్యాండ్ సీలింగ్ రికార్డులను సక్రమంగా ధృవీకరించకపోవడం, తదితర అభియోగాలపై సస్పెన్షన్తో పాటు ఛార్జ్ మెమో జారీ చేశారు.గ్రామ రెవెన్యూ అధికారి కె.వెంకటస్వామి అవసరమైన విచారణ/ధృవీకరణ చేయకపోవడం, రికార్డుల్లోని ముఖ్యమైన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాకపోవడం, తదితర అభియోగాలపై గ్రామ రెవెన్యూ అధికారిని సస్పెన్షన్తో పాటు ఛార్జ్ మెమో జారీ చేశారు.జూనియర్ అసిస్టెంట్ ఎస్.మహమ్మద్ షఫీ ల్యాండ్ సీలింగ్ రికార్డులను సక్రమంగా పరిశీలించకుండా సంబంధిత ఎండార్స్మెంట్ జారీ ప్రక్రియలో వ్యవహరించడం, కీలకమైన రికార్డు నమోదులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురాకపోవడం, తదితర అభియోగాలపై సస్పెన్షన్తో పాటు ఛార్జ్ మెమో జారీ చేశారు.

ముగ్గురికి ఛార్జ్ మెమోలు జారీ అనంతపురం ఆర్డీఓ కార్యాలయం డిప్యూటీ తహసీల్దార్ యు.రాజేంద్రప్రసాద్ ఆర్డీఓ కార్యాలయంలోని ల్యాండ్ సీలింగ్ రిజిస్టర్ లో ఉన్న జ.జ.బీ.శీ.2963/75 ఎఞా, ఎా.బీ.శీ.770-జు2 నమోదు పరిశీలించకపోవడం, సంబంధిత వ్యత్యాసాలను కాంపిటెంట్ అథారిటీ దృష్టికి తీసుకురాకపోవడం, తదితర అభియోగాలపై ఛార్జ్ మెమో జారీ చేశారు.కలెక్టరేట్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ (ల్యాండ్ రిఫార్మ్స్ లో డిప్యుటేషన్) కె.పవన్ కుమార్ సంబంధిత భూ ఫైల్ను పరిశీలించే సమయంలో ల్యాండ్ సీలింగ్ రికార్డులను సక్రమంగా పరిశీలించకపోవడం, తదితర అభియోగాలపై ఛార్జ్ మెమో జారీ చేసి శాఖాపరమైన విచారణకు చర్యలు చేపట్టారు.అనంతపురం ఆర్డీఓ కార్యాలయం అప్పటి డిఏఓ (ఇంచార్జి) ఎస్.బి.కుళ్లాయప్ప ల్యాండ్ సీలింగ్ రిజిస్టర్ లోని కీలక నమోదులను సక్రమంగా పరిశీలించకపోవడం, సంబంధిత రికార్డులతో ప్రతిపాదనను సరిపోల్చి వ్యత్యాసాలను కాంపిటెంట్ అథారిటీ దృష్టికి తీసుకురాకపోవడం, తదితర అభియోగాలపై ఛార్జ్ మెమో జారీ చేశారు.మొత్తంగా ఈ వ్యవహారంలో 4 మంది ఉద్యోగులను సస్పెండ్ చేసి, మరో 3 మంది ఉద్యోగులకు ఛార్జ్ మెమోలు జారీ చేసి శాఖాపరమైన విచారణకు చర్యలు చేపట్టారు.ప్రభుత్వ భూములు, ల్యాండ్ సీలింగ్ భూములు మరియు నిషేధిత ఆస్తులకు సంబంధించిన రికార్డుల పరిశీలనలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం లేదా రికార్డుల ధృవీకరణలో లోపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, బాధ్యతలో లోపాలు గుర్తించిన సందర్భాల్లో నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# పల్లె ఉమా జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



అనంతపురం ఆగస్టు 17 నేటి శుభోదయ అనంతపురం నగర సమీపంలో ,శ్రీ బాలాజీ విద్యా సంస్థల ఫౌండర్, కరెస్పాండెంట్, మాజీ మంత్రి డా. పల్లె రఘునాథ రెడ్డి సతీమణి పల్లె ఉమా జయంతిని పురస్కరించుకుని పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారుఈ సందర్భంగా డా. పల్లె రఘునాథ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి విజయవంతమైన వ్యక్తి వెనుక కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని అన్నారు. శ్రీ బాలాజీ విద్యా సంస్థల అభివృద్ధిలో పల్లె ఉమా గారి సహకారం, ప్రోత్సాహం మరువలేనిదని తెలిపారు. ఆమె అందించిన నైతిక మద్దతు తనకు రాజకీయ, విద్యా రంగాల్లో ప్రజలకు సేవ చేయడానికి ఎంతో బలాన్నిచ్చిందని పేర్కొన్నారు. పల్లె ఉమా స్మారకంగా ఏర్పాటు చేసిన బాలాజీ సేవా సమితి ఆధ్వర్యంలో పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల, పీవీకేకే పాలిటెక్నిక్, శ్రీ బాలాజీఎం బి ఏ ఫార్మసీ కళాశాలలు, శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ ఉద్యాన కళాశాలల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో శ్రీ బాలాజీ విద్యా సంస్థల ఛైర్మన్ డా. పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాళ్లు డా. బండి రమేశ్ బాబు, డా. సుబ్బారావు, డా. మన్మధేశ్వర రెడ్డి, డా. ప్రదీప్, డా. వైభవ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని కీ.శే. పల్లె ఉమా కి ఘనంగా నివాళులు అర్పించారు.

# అందరికీ ఇసుక అందుబాటులో ఉంచాలి.. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



అనంతపురం బ్యూరో ఆగస్టు 17 నేటి శుభోదయ జిల్లాలో ఎలాంటి కొరత లేకుండా అందరికీ ఇసుక అందుబాటులో ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ (ఖూాజ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, మైన్స్ ఎడి ఆదినారాయణ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి గంగాధర్, డిపిఒ నాగరాజునాయుడు, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రజలందరికీ ఇసుక సులభంగా, అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. డికాస్టింగ్ పట్టా భూములకు సంబంధించి స్టేట్ క్లియరెన్స్ మరియు అనుమతులు తీసుకురావడానికి రెండు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. కంబదూరు మండలం నూతిమడుగు గ్రామంలోని ఓపెన్ సాండ్ రీచ్కి సంబంధించి ఇసిసిఐఫ్ అనుమతులు, తదితర క్లియరెన్సులు సాధించడానికి కమిటీ ఆమోదం తెలిపింది. కర్లపల్లి ఓపెన్ సాండ్ రీచ్కు ఇసిఐఎఫ్తో సహా అన్ని రకాల అనుమతులు పూర్తి కావడంతో, త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇసుక కొరత లేకుండా, అందరికీ అందుబాటులోనే లభించేలా చర్యలు వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ట్రాఫిక్ సమస్యలు లేని నగరంగా విజయవాడ ను తయారు చేయడమే లక్ష్యం

**-ఎంపీ చిన్ని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీషా, ఎంపీ చిన్ని సమక్షంలో రైల్వే, విఎంసి అధికారులతో సమావేశం**



విజయవాడ, ఆగస్టు 17 (నేటి శుభోదయ):- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ లక్ష్మీ షా, ఎంపీ చిన్ని సమక్షం లో రైల్వే, వి ఎం సి అధికారుల తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విఎంసి, రైల్వే శాఖలతో ఉన్న అనుబంధ ట్రాఫిక్ సమస్యలపై చర్చించారు. సమావేశంలో అధికారులకు ఎంపీ చిన్ని పలు సూచనలు చేశారు. సమావేశం అనంతరం ఎంపీ చిన్ని మీడియాతో మాట్లాడుతూ కలెక్టర్ సమక్షంలో రైల్వే మరియు మున్సిపల్ కార్పొరేషన్ రెండు ఇద్దరితో కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు దాని లో భాగంగా ఇవాళ ఆర్ యు బి కొన్ని రైల్వేలో శాంక్షన్ అయినా కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ లో కొన్ని అడ్డంకులు అంతేకాకుండా మున్సిపల్ కార్పొరేషన్ లో కొన్ని సమస్యల టెండర్ ప్రక్రియ లేట్ అయిందని అన్నారు. ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరించుకుని ముఖ్యంగా కొత్తరాజేశ్రీపేట టు పాతరాజేశ్రీపేట ఆర్యుబి ఎల్సి నెంబర్ 8 గుండల వీటికి తోడు ఎర్రకట్ట వంతిన ఈ మూడిటికీ ముఖ్యంగా టెండర్లు లేట్ అవ్వడం జరిగింది అని తెలియజేసారు.రెండు డిపార్ట్మెంట్స్ వారు మాట్లాడుకుని వాటిని పరిష్కరించే విధంగా అందరం కూడా ఒక అగ్రిమెంట్ కి వచ్చారని అన్నారు.అంతేకాకుండా ఇవాళ విజయవాడ నగరంలో ఎన్నో డ్రైన్లు రైల్వే వారితో సంబంధం ఉన్నాయని తెలిపారు వాటిని కూడా పరిష్కరించే విధంగా ఇవాళ సమావేశంలో మాట్లాడటం జరిగింది అని వెల్లడించారు. వీటికి తోడు మధురానగర్ నుంచి వాంబే రైల్వే శాఖలతో ఉన్న అనుబంధ ట్రాఫిక్ సమస్యలపై చర్చించారు. సమావేశంలో అధికారులకు ఎంపీ చిన్ని పలు సూచనలు చేశారు. సమావేశం అనంతరం ఎంపీ చిన్ని మీడియాతో మాట్లాడుతూ కలెక్టర్ సమక్షంలో రైల్వే మరియు మున్సిపల్ కార్పొరేషన్ రెండు ఇద్దరితో కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు దాని లో భాగంగా ఇవాళ ఆర్ యు బి కొన్ని రైల్వేలో శాంక్షన్ అయినా కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ లో కొన్ని అడ్డంకులు అంతేకాకుండా మున్సిపల్ కార్పొరేషన్ లో కొన్ని సమస్యల టెండర్ ప్రక్రియ లేట్ అయిందని అన్నారు.ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరించుకుని ముఖ్యంగా కొత్తరాజేశ్రీపేట టు పాతరాజేశ్రీపేట ఆర్యుబి ఎల్సి నెంబర్ 8 గుండల వీటికి తోడు ఎర్రకట్ట వంతిన ఈ మూడిటికీ ముఖ్యంగా టెండర్లు లేట్ అవ్వడం జరిగింది అని తెలియజేసారు.రెండు డిపార్ట్మెంట్స్ వారు మాట్లాడుకుని వాటిని పరిష్కరించే విధంగా అందరం కూడా ఒక అగ్రిమెంట్ కి వచ్చారని అన్నారు.అంతేకాకుండా రైల్వే శాఖలతో ఉన్న అనుబంధ ట్రాఫిక్ సమస్యలపై చర్చించారు. సమావేశంలో అధికారులకు రైల్వేలో శాంక్షన్ అయినా కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ లో కొన్ని అడ్డంకులు అంతేకాకుండా మున్సిపల్ కార్పొరేషన్ లో కొన్ని సమస్యల టెండర్ ప్రక్రియ లేట్ అయిందని అన్నారు. ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరించుకుని ముఖ్యంగా కొత్తరాజేశ్రీపేట టు పాతరాజేశ్రీపేట ఆర్యుబి ఎల్సి నెంబర్ 8 గుండల వీటికి తోడు ఎర్రకట్ట వంతిన ఈ మూడిటికీ ముఖ్యంగా టెండర్లు లేట్ అవ్వడం జరిగింది అని తెలియజేసారు. అది కూడా రైల్వే వారు చేయాలని ఈ సమావేశంలో కోరటం జరిగింది అని అన్నారు తప్పకుండా వారు దాన్ని పరిశీలిస్తాన్నారు.గతం లో జీఎం వచ్చినప్పుడు ఆ రైల్వే మంచి నీళ్లు పైప్లైన్ కూడా రైల్వే డిపార్ట్మెంట్ వారే చేయాలని కోరినట్లు తెలిపారు.కాబట్టి ఈ సమస్యలన్నిటిని కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించి వచ్చే వారంలో ఒక యాక్షన్ ప్లాన్ రెడీ చేసి రైల్వే వాళ్ళు టెండర్ కి వెళ్లి ఈ ఆర్ యు బి లు ఆర్వోబీలు అన్నీ వచ్చే విధంగా కృషి చేయడానికి ఈ సమావేశం చ ం. ఈ సమస్యలన్నీ పరిష్కారమై విజయవాడ నగరంలో ట్రాఫిక్ సమస్యలు లేని నగరంగా తయారు చేయటమే జిల్లా యంత్రంగం అందరం కూడా కలిసికట్టుగా పనిచేస్తున్నాం అని అన్నారు.త్వరలో అన్నీ కూడా పరిష్కారమై పనులు ప్రారంభం అవుతాయని అందరినీ ఆశిస్తున్నట్లు ఎంపీ చిన్ని తెలియచేసారు ఈ కార్యక్రమంలో విఎంసి అధికారులు రైల్వే అధికారులు, జోనల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు నిలయం యూ పి హెచ్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

**--- హెడ్మాస్టర్ కళ్ళముందే తప్పుడు వ్యవహారం**




ఖమ్మం, నేటి శుభోదయ ఖమ్మం ఖానాపురం యుపిహెచ్ కాలనీకి చెందినటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు అక్రమాలకు నిలయంగా మారింది. అక్కడ పనిచేస్తున్నటువంటి ఓ ప్రైవేటు కాంట్రాక్ట్ మహిళా వర్కర్ స్కూల్ ఆవరణ పరిధిలో పలు రకాలుగా చేదును ప్రోత్సహించిన ఆటువైపు చూడని పరిస్థితి నేలకొంది. ఈ విషయం పాఠశాల హెడ్మాస్టర్ కి తెలిసిన పట్టించుకోని వైనం అలస్యంగా వెలుగు లోకి వచ్చింది. విద్యాబుద్ధులు నేర్పుకోవాల్సినటువంటి పిల్లల ముందే ఇటువంటి కార్యక్రమాలు జరుగుతూ ఉంటే పిల్లలకి వీళ్ళు విద్యని నేర్పుతున్నట్లా, చెడు అలవాటులను కళ్ళముందే చూపిస్తున్నట్లా అనే అనుమానం వ్యక్తం అవుతుంది. దేవాలయం లాంటి పాఠశాలలో అక్రమ సమస్య గురించి కాలనీవాసులు పలు రకాలుగా అనుకుంటున్నారు. ఇన్ని తెలిసినా ఆ మహిళను స్కూలులో ఉద్యోగం కొనసాగిస్తున్నటువంటి స్కూల్ హెడ్మాస్టర్ పై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుచున్నారు. ఆగస్టు 13, సాయంకాలం స్కూలు ఆవరణ నందు పాఠశాలలో పనిచేస్తున్నటువంటి సదరు మహిళ కాంట్రాక్ట్ వర్కర్, తనకు నచ్చిన వ్యక్తి తో స్కూలు ఆవరణలో ఉన్నటువంటి బాత్రూంలో అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తుండగా ఆ మహిళ భర్త వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని దేహశుద్ధి చేశారు. అక్కడ జరుగుతున్నటువంటి గొడవను స్థానికులు చూసి ఆశ్చర్యపోయి ఇది పాఠశాల లేదంటే అక్రమ సంబంధాలకు అడ్డానా అని వారిని ప్రశ్నించడం జరిగింది.అక్కడ పనిచేస్తున్నటువంటి ఓ ప్రైవేటు కాంట్రాక్ట్ మహిళా వర్కర్ స్కూల్ ఆవరణ పరిధిలో పలు రకాలుగా చేదును ప్రోత్సహించిన ఆటువైపు చూడని పరిస్థితి నేలకొంది. ఈ విషయం పాఠశాల హెడ్మాస్టర్ కి తెలిసిన పట్టించుకోని వైనం అలస్యంగా వెలుగు లోకి వచ్చింది. విద్యాబుద్ధులు నేర్పుకోవాల్సినటువంటి పిల్లల ముందే ఇటువంటి కార్యక్రమాలు జరుగుతూ ఉంటే పిల్లలకి వీళ్ళు విద్యని నేర్పుతున్నట్లా, చెడు అలవాటులను కళ్ళముందే చూపిస్తున్నట్లా అనే అనుమానం వ్యక్తం అవుతుంది. దేవాలయం లాంటి పాఠశాలలో అక్రమ సమస్య గురించి కాలనీవాసులు పలు రకాలుగా అనుకుంటున్నారు. ఇన్ని తెలిసినా ఆ మహిళను స్కూలులో ఉద్యోగం కొనసాగిస్తున్నటువంటి స్కూల్ హెడ్మాస్టర్ పై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుచున్నారు. ఆగస్టు 13, సాయంకాలం స్కూలు ఆవరణ నందు పాఠశాలలో పనిచేస్తున్నటువంటి సదరు మహిళ కాంట్రాక్ట్ వర్కర్, తనకు నచ్చిన వ్యక్తి తో స్కూలు ఆవరణలో ఉన్నటువంటి బాత్రూంలో అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తుండగా ఆ మహిళ భర్త వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని దేహశుద్ధి ఈ గొడవ జరుగుతున్న సమయంలో స్కూలు ఎదురుగా ఉన్నటువంటి ఒక స్థానిక నాయకులు . ఇన్ని జరుగుతున్న ఆ స్కూల్ హెడ్మాస్టర్ వారిపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావు ఇస్తోంది. ఈ విషయాన్ని డి ఈ ఓ, ఎం ఈఓ దృష్టికి తీసుకెళ్లడం కోసం మీడియా ప్రతినిధి పలుమార్లు ఫోను చేసిన స్పందించక పోవడం శోచనీయం. ఈ వైనం స్కూల్లో జరుగుతున్నటువంటి సమస్య పై అధికారులు తక్షణమే స్పందించి స్కూల్ హెడ్మాస్టర్ను తక్షణమే విధుల నుంచి తొలగించి, కాంట్రాక్టు ఉద్యోగి అయినటువంటి సదరును మహిళను కూడా విధుల నుంచి తొలగించవలసిందిగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.









# ఖమ్మంలో పలు ప్రవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామారావు

**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లాలో ని ప్రైవేట్ హాస్పిటల్ మాధవి క్లినిక్, శ్రీనివాస్ నగర్, డాక్టర్ హెల్త్ హోమియోపతి, మిత్ర డయాగ్నస్టిక్ సెంటర్ లను జిల్లా వైద్యాఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో అందిస్తున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది వివరాలు, రోగుల రికార్డులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, ఫైర్ సేఫ్టీ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, . హాస్పిటల్‌లో క్లినికల్ ఇస్టాబెలస్మెంట్ యాక్ట్, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సూచించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు, పారదర్శకమైన చికిత్స, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు అవసరమైన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని హాస్పిటల్ యాజమాన్యానికి సూచించారు. తనిఖీ సందర్భంగా గుర్తించిన అంశాలపై అవసరమైన వివరాలు సమర్పించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌ఓ స్పష్టం చేశారు. ప్రైవేట్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్, డయాగ్నస్టిక్ కేంద్రాలు తదితర వైద్య సంస్థలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రోగుల భద్రత, నాణ్యమైన వైద్య సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.

# త్రాగునీటి ఎద్దడి లేకుండా పకడ్బందీ చర్యలు : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం, నేటి శుభోదయ :** జిల్లాలో ప్రస్తుతం త్రాగునీటి ఎద్దడి లేకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్రాగునీటి అవసరాల కోసం పాలేరు, వైరా జలాశయాల్లో తగినంత నీటి నిల్వలు ఉన్నాయని అన్నారు. పాలేరు జలాశయంలో ప్రస్తుతం 17.3 అడుగుల నీటిమట్టం ఉందని, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల త్రాగునీటి అవసరాలకు సుమారు 60 రోజుల పాటు నీరు సరిపోతుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా వైరా జలాశయంలో 16.8 అడుగుల నీటిమట్టం ఉందని, వైరా, మధిర నియోజకవర్గాల త్రాగునీటి అవసరాలకు సుమారు 135 రోజుల పాటు నీరు అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుతం త్రాగునీటికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. రానున్న రోజుల్లో నమోదయ్యే వర్షపాతం, ప్రాజెక్టులకు వచ్చే వరద ప్రవాహాలను బట్టి సాగునీటిని విడుదల చేసే అంశంపై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రస్తుతం మాత్రం త్రాగునీటి అవసరాలను తీర్చడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రైతులు తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలని కలెక్టర్ సూచించారు. త్రాగునీటి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు, అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం త్రాగునీటి సరఫరాకు ఎలాంటి సమస్య లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# సాగర్ ఆయకట్టు రైతుల పంటలు ఎండిపోకుండా కాపాడాలి : మంత్రి తుమ్మల



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు కింద రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోకుండా సకాలంలో సాగునీరు అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి లభ్యతను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించేలా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. సాగర్ ఆయకట్టు పరిధిలో ప్రస్తుతం సాగు చేసిన పంటలకు అవసరమైన నీటిని సకాలంలో అందించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ సమస్యను గత వారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దృష్టికి, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్‌లను ప్రారంభించి గోదావరి జలాలను సాగర్ ఆయకట్టు ప్రాంతాలకు అందించేందుకు వారు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేసినందుకు మంత్రి తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ల ఆదేశాల మేరకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసే ప్రక్రియను చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ఆగస్టు 15వ తేదీన అశ్వాపురం మండలం బిజ్జి కొత్తూరు వద్ద సీతారామ ప్రాజెక్టు మోటార్లను ప్రారంభించి గోదావరి జలాలను రాజీవ్ లింక్ కెనాల్ కు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా సాగర్ ఆయకట్టు కింద ఉన్న ప్రధాన చెరువులకు నీరు చేరుతున్నాయని మంత్రి తెలిపారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులు సాగు చేసిన పంటలకు అవసరమైన నీటిని సక్రమంగా, సకాలంలో అందించేందుకు నీటిపారుదల శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రధాన కాలువలు, ఉపకాలువలు, కెనాల్‌లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎక్కడైనా గండ్లు, లీకేజీలు లేదా ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే మరమ్మతులు చేపట్టి నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి ప్రవాహంలో ఎలాంటి అంతరాయం లేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి వస్తున్న జలాలను అత్యంత జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. రైతులకు అవసరమైన మేరకు నీరు అందేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా నీటి విడుదలను చేపట్టాలని, ఒక ప్రాంతానికి అధికంగా నీరు వెళ్లి మరో ప్రాంతంలోని రైతులకు నీటి కొరత ఏర్పడకుండా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ఆయకట్టు చివరి భూముల వరకు నీరు చేరేలా ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. రైతులు కూడా నీటిని పొదుపుగా, నీటి లభ్యతను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించేలా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. సాగర్ ఆయకట్టు పరిధిలో ప్రస్తుతం సాగు చేసిన పంటలకు అవసరమైన నీటిని సకాలంలో అందించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ సమస్యను గత వారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దృష్టికి, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్‌లను ప్రారంభించి గోదావరి జలాలను సాగర్ ఆయకట్టు ప్రాంతాలకు అందించేందుకు వారు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేసినందుకు మంత్రి తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ల ఆదేశాల మేరకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసే ప్రక్రియను చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ఆగస్టు 15వ తేదీన అశ్వాపురం మండలం బిజ్జి కొత్తూరు వద్ద సీతారామ ప్రాజెక్టు మోటార్లను ప్రారంభించి గోదావరి జలాలను రాజీవ్ లింక్ కెనాల్ కు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా సాగర్ ఆయకట్టు కింద ఉన్నఅవసరానికి అనుగుణంగా వినియోగించుకోవాలని మంత్రి తుమ్మల కోరారు. కాలువలకు గండ్లు పడటం, నీటి ప్రవాహంలో అంతరాయం ఏర్పడటం లేదా ఇతర సమస్యలు కనిపించిన వెంటనే సంబంధిత నీటిపారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే అందుబాటులో ఉన్న నీటితో ఎక్కువ విస్తీర్ణంలోని పంటలను కాపాడుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. రైతులు వేసిన పంటలను కాపాడటమే నీటి లభ్యతను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించేలా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. సాగర్ ఆయకట్టు పరిధిలో ప్రస్తుతం సాగు చేసిన పంటలకు అవసరమైన నీటిని సకాలంలో అందించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ సమస్యను గత వారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దృష్టికి, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్‌లను ప్రారంభించి గోదావరి జలాలను సాగర్ ఆయకట్టు ప్రాంతాలకు అందించేందుకు వారు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేసినందుకు మంత్రి తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ల ఆదేశాల మేరకు సీతారామ తేదీన అశ్వాపురం మండలం బిజ్జి కొత్తూరు వద్ద సీతారామ ప్రాజెక్టు మోటార్లను ప్రారంభించి గోదావరి జలాలను రాజీవ్ లింక్ కెనాల్ కు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా సాగర్ ఆయకట్టు కింద ఉన్నప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. నీటి లభ్యత పరిమితంగా ఉన్న పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టును సమర్థవంతంగా వినియోగించి రైతులకు గరిష్ఠ ప్రయోజనం కలిగేలా అధికారులు పనిచేయాలని అన్నారు. సాగర్ ఆయకట్టు రైతుల పంటలను కాపాడేందుకు తక్షణం స్పందించి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను విడుదల చేసేందుకు సహకరించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి కి ఖమ్మం జిల్లా ప్రజలు, రైతుల తరఫున మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్, డిప్యూటి సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్ కు తుమ్మల ధన్యవాదాలు



**ఖమ్మం, నేటి శుభోదయ :** సీతారామ ప్రాజెక్టు ద్వారా సత్తుపల్లి ట్రంక్ పరిధిలోని ఆయకట్టు రైతులకు సాగునీరు అందించే ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. మంత్రి తుమ్మల ప్రత్యేక కృషితో మూడు మండలాలు సస్యశ్యామలం కానున్నాయి. మూడో పంప్‌హౌస్ నుంచి నాలుగో పంప్‌హౌస్ మధ్య అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.45 కోట్లు విడుదల చేసింది. దమ్మపేట, అశ్వారావుపేట మండలాల పరిధిలో మొత్తం 532 ఎకరాల భూమి సేకరణకు ఈ నిధులను వినియోగించనున్నారు. ఈ భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, మూడో పంప్‌హౌస్ నుంచి నాలుగో పంప్‌హౌస్ ద్వారా నీటిని విడుదల చేసేందుకు అవసరమైన పనులను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. ఈ సీజన్‌లోనే ఆయకట్టుకు నీరు అందించేలా పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు సీతారామ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే దమ్మపేట, అశ్వారావుపేట, సత్తుపల్లి తదితర మండలాలకు గోదావరి జలాలు చేరనున్నాయి. ప్రాజెక్టు పూర్తయిన అనంతరం సుమారు 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. దీనివల్ల ఇప్పటివరకు వర్షాధార పంటలనున సాగు చేస్తున్న రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సమయాల్లో సీతారామ ప్రాజెక్టు జలాలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్, డిప్యూటి సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు సత్తుపల్లి ట్రంక్ భూసేకరణకు రూ.45 కోట్లు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరియు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో భేటీ అయి, దమ్మపేట, అశ్వరావుపేట, సత్తుపల్లి మండలాల పరిధిలో 532 ఎకరాల భూసేకరణకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ రోజు నిధుల విడుదలకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో దమ్మపేట, అశ్వరావుపేట, సత్తుపల్లి మండలాల్లోని భూములు సస్యశ్యామలం కానున్నాయి. ఆయా ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు సైతం శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, మూడో పంప్‌హౌస్ నుంచి నాలుగో పంప్‌హౌస్ ద్వారా నీటిని విడుదల చేసేందుకు అవసరమైన పనులను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. ఈ సీజన్‌లోనే ఆయకట్టుకు నీరు అందించేలా పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు సీతారామ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే దమ్మపేట, అశ్వారావుపేట, సత్తుపల్లి తదితర మండలాలకు గోదావరి జలాలు చేరనున్నాయి. ప్రాజెక్టు పూర్తయిన అనంతరం సుమారు 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. దీనివల్ల ఇప్పటివరకు వర్షాధార పంటలనున సాగు చేస్తున్న రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సమయాల్లో సీతారామ ప్రాజెక్టు జలాలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్, డిప్యూటి సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు సత్తుపల్లి ట్రంక్ భూసేకరణకు రూ.45 కోట్లు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరియు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని భూసేకరణ, పైప్‌లైన్, పంప్‌హౌస్ తదితర పనులను సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు ఆయకట్టుకు చేరితే ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగానికి గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

# మహా గణపతి ఉత్సవాలకు వేళాయే..!!

**- మట్టి పూజతో విగ్రహాశీ తయారీ పనులకు శ్రీకారం**

**విశాఖపట్నం నేటి శుభోదయ ఆగస్టు :** 18 గణపతి ఉత్సవాలకు పేరుగాంచిన గాజువాక పట్టణశీలోని ఎస్ వి ఎంటర్టైన్మెంట్ నిర్వహణలో రూపుదిద్దుకుంటున్న కోటి గాజులతో దివ్య కంకణ అలంకార మహాగణపతి విగ్రహం తయారీ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం మట్టి పూజ చేశారు. స్వామివారి విగ్రహం పాదాల చెంత మట్టిని అలంకరించి అర్చకుల మంత్రోచ్ఛారణ మధ్య పూజలు నిర్వహించారు. ని . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ గణపతి ఉత్సవాలకు ఖైతరాబాద్ పేరుగాంచితే అందుకు దీటుగా గాజువాకలో గత కొన్నేళ్లుగా ఉత్సవాలను నిర్వహిస్తూ ఎస్వీ ఎంటర్టైన్మెంట్ సంస్థ ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకొస్తుందని కొనియాడారు. విశాల ప్రాంగణం, శ్రీనగర్ డిమార్ట్ కు ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో అనకాపల్లి కళాకారులచే విగ్రహం తయారీ జరుగుతుంది అని, ఇందుకోసం కోటి గాజులను వినియోగించడం ఇది ఎంతో శుభప్రదం అని పేర్కొన్నారు. ఉత్సవాల నిర్వహణతో గాజువాక ఖ్యాతి ప్రపంచానికే తెలియచెప్పేలా నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొశిరెడ్డి జ్యోతి, బిజెపి నాయకులు గూటూరు శంకరరావు, బాటా శ్రీనివాసరావు, కొసిరెడ్డి పృథ్వి తదితరులు పాల్గొన్నారు

## నితిన్ నబిన్ రాక నేపథ్యంలో గాజువాకలో భాజపా స్వాగత తోరణాలు



భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమితులైన తర్వాత తొలిసారిగా ఉత్తరాంధ్ర గడ్డపై అడుగుపెడుతున్న నితిన్ నబిన్ కు ఘన స్వాగతం పలికేందుకు బిజెపి విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో ఏపీ మీడియా ప్యానలిస్టు,గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసిఁగ రావు ఆధ్వర్యంలో గాజువాక ప్రాంతంలో జెండాలు,భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అధినేతకు స్వాగతం అంటూ అడుగడుగున తోరణాలు కట్టారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ చిన్న వయసులోనే ప్రతిష్టాత్మక పదవిని అధిరోహించి ఉత్తరాంధ్రకు మొదటిసారి వస్తున్న నితిన్ నబిన్ కు అఖండ స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు ఆయన రాకతో బిజెపి శ్రేణుల్లో నూతనుత్సాహం నెలకొందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ బలోపేతంలో నితిన్ నబిన్ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పార్టీని బలమైన శక్తిగా తీర్చిదిద్దడంలో రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. జిల్లాలో అధ్యక్షులు పరశురామరాజు నేతృత్వంలో అన్ని నియోజకవర్గాల్లో పార్టీ బలం పుంజుకుందని తెలిపారు. నితిన్ నబీన్ రాకను స్వాగతిస్తూ గాజువాక నియోజకవర్గ వ్యాప్తంగా షీలా నగర్ నుండి కూర్మన్నపాలెం వరకు అన్ని కూడళ్లలో పార్టీ జెండాలను ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని కేఎన్ఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా ప్యానల్ లిస్ట్ గూటూరు శంకరరావు,సీనియర్ నాయకులు బాటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు.. పెన్షన్ సాధిస్తాం..!!



విశాఖపట్నం నేటి శుభోదయ ఆగస్టు : 18 రాష్ట్రంలో జర్నలిస్టులు స్వేచ్ఛగాపూర్తి స్థాయిలో సమాచారం సేకరించుకొని వార్తలు రాసుకోవడానికి కేంద్ర . రాష్ట్ర ప్రభుత్వాలు వెసులుబాటు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు పేర్కొన్నారు.. ఇందుకోసం కేంద్రం తీసుకువచ్చిన ఐటీ చట్టంలో జర్నలిస్టులకు ఇబ్బందులు లేకుండా సవరణలు చేయాలని అప్పటివరకు దేశవ్యాప్తంగా రాజీలేని పోరాటం సాగిస్తామని ఆయన స్పష్టం చేశారు సోమవారం డాబా గార్డెన్స్ వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ప్రెస్ క్లబ్ లో ప్రస్తుతం దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పెను సవాళ్లు అనే అంశంపై ఆంజనేయులు ప్రత్యేక ప్రసంగం చేశారు.. గతంలో కేంద్రం తీసుకువచ్చిన సమాచార హక్కు చట్టం ప్రకారం ఎవరైనా ఎప్పుడైనా ఎటువంటి గోప్యత లేకుండా అవసరమైన సమాచారం తీసుకోవచ్చునని చెబుతుందన్నారు.. ఇక 2023లో కేంద్రం తీసుకువచ్చిన ఐటీ చట్టం ప్రకారం సమాచారం సేకరణ విషయంలో అనేక నిబంధనలు ప్రస్ఫుటం చేస్తుందన్నారు.. సమాచారం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని గోప్యత పాటించాలని ఎలా పడితే అలా సమాచారం ఇవ్వడం కుదరదని కొన్ని అంశాలు చెబుతున్నాయన్నారు.. కాబట్టి దీనివల్ల నిజాయితీగా వార్తలు రాసే జర్నలిస్టులు కొన్ని సందర్భాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.. కొన్ని ప్రాంతాల్లో జర్నలిస్టులు సేకరించిన సమాచారం కు సోర్స్ కోరుతూ అధికారులు పోలీసులు.. కేంద్రం ఈ విషయంలో జోక్యం చేసుకొని పాత్రికేయులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమాచార సేకరణ కోసం అవసరమైన ఐటి చట్టంలో సవరణలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు.. పెన్షన్ సదుపాయం డిమాండ్లు సాధించి తీరుతామన్నారు.. సభకు అధ్యక్షత వహించిన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి (ఎన్ఏజే) ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం సాగించి తప్పకుండా సాధిస్తామన్నారు.. అలాగే జర్నలిస్టుల హక్కుల సాధనకు తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు.. ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి కొన్ని సమస్యలు పరిష్కరించగలిగామన్నారు.. ఈసందర్భంగా వీరు స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ లోగో ఆవిష్కరించారు.. ఈ సమావేశంలో ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ కార్యదర్శి జి శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు బి ..శివప్రసాద్ బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు.. కార్యదర్శి కింతాడ మదన్.. మల్ల దేవ త్రినాథ్ ..స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ కార్యదర్శి శ్రీనివాస్.. కె ఎస్ శర్మ హరి .. బొబ్బర ప్రసాద్. రాజ శేఖర్. చక్రి. కోస్తా ప్రసాద్ .. తదితరులు పాల్గొన్నారు.

## బాపడపాలెం, భరిణికం, పరవాడ దళితపేటలో సమస్యల పరిష్కరించాలి : సిఐటియు

విశాఖపట్నం నేటి శుభోదయ ఆగస్టు : 18 పరవాడ.సామాజిక శంఖారావంరాష్ట్ర వ్యాప్తంగా దళితులపై వివక్షతకు వ్యతిరేకంగా ప్రజా సంఘాలు సర్వేలకు పిలుపునిచ్చాయి .అందులో భాగంగా సోమవారం భరణి కం, బాపడ పాలెం, పరవాడగ్రామంలో సిఐటియు నాయకులుగనిశెట్టి.సత్యనారాయణపర్యటన చేయడంజరిగింది. ఈగ్రామంలలోఎదుర్కొంటున్న సమస్యలపైదళితులను ఆరా తీయడం జరిగింది. పరవాడలో స్మశాన వాటిక దళితులకు లేకపోవడం విచారకరమన్నారు. బాపట్లపాలెంలో నీరు ప్రవహించే డ్రైనేజీ పూర్తిగా మూసుకుపోయిందని, పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని తెలిపారు. ఇంటింటికోలాయిలు ఏర్పాటు చేయలేదని తెలిపారు. బర్నింగ్ కం దళితపేటలో వీధిలైట్లు, కొళాయి నుండి నీరు రావడం లేదన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి



అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

## తాడేపల్లిగూడెంలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తాడేపల్లిగూడెం, ఆగస్టు 17 : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) 70 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. యూనియన్ జిల్లా కమిటీ మరియు యూనియన్ అనుబంధ తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ సెంటర్ ఎస్వీఆర్ సర్కిల్ నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా నియోజకవర్గంలోని పాత్రికేయులంతా ఎస్వీఆర్ సర్కిల్ కి చేరుకున్నారు. అక్కడ వారి వారి మోటార్ సైకిళ్లకు ఏపీయూడబ్ల్యూజే 70 వసంతాల లోగో తో కూడిన జండాలను కట్టుకుని, స్టిక్కర్లను అంటించుకున్నారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీవో ఎం.సూర్యారావుకు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూనియన్ రాష్ట్ర కమిటీ రూపొందించిన తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఆర్డీవో సూర్యారావు స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అనంతరం అక్కడ నుంచి జర్నలిస్టులు ర్యాలీగా బయలుదేరి పెంటపాడు గేటు సెంటర్ మీదుగా సంఘం మేడ నుంచి డి.ఆర్.గోయంక డిగ్రీ కళాశాలకు చేరుకుని ఎస్ టి వి ఎన్ హిందూ హైస్కూల్ మీదుగా పెంటపాడు మండల రెవెన్యూ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ కొద్దిసేపు నినాదాలు చేసి అనంతరం తహసిల్దార్ వై. రవికుమార్ కు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. మార్గం మధ్యలో తాడేపల్లిగూడెం పట్టణం పోలీస్ ఐలాండ్ సెంటర్లోను కొద్దిసేపు ప్రదర్శనగా ఆగి నినదించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి మురళీకృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టుల కోసం పని చేస్తున్న ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ లో మన రాష్ట్రానికి చెందిన ఏపీయూడబ్ల్యూజే అత్యంత కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. ఐజేయు సెక్రటరీ పట్టణానికి చెందిన డి. సోమ సుందర్ ఎన్నిక కావడం మనందరికీ ఎంతో గర్వకారణమన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి గజపతి ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకు, వారి సంక్షేమానికి, వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు ఏడు దశాబ్దాలు గా ఏపీయూడబ్ల్యూజే కృషి కొనసాగిస్తుందన్నారు. ఈ ఏడాది పొడవునా యూనియన్ 70 వసంతాల ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలడుగు సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఏపీ యుడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిటీ కేబుల్ మేనేజర్ వై. ఎన్.వి.రమేష్ సీనియర్ జర్నలిస్టులు షేక్ ఖాదర్ మోహుయుద్దీన్, చిక్కాల రామకృష్ణ, ఏ.వి.నరసింహారావు, కోలాటి మోషే బాబు, ఏ.వి.రామరాజు, ఆర్.కిషోర్, ల్లి పుండరీకాక్షుడు, మారంపూడి ఏసు, చింతకాయల దొరబాబు, శీలి మహేష్, గారపాటి ప్రసాద్, గంటా శివ, డోలా కళ్యాణ్, కమల్, బాసంశెట్టి బాల బాలాజీ, సింగులూరి వీర్రాజు, ఐతం ప్రసాద్, చిట్రోజు కృష్ణ, కళింగ లక్ష్మణరావు, సురగాల రాంబాబు, శీలి నరేష్, తాతిరాజు నాగేశ్వరరావు, ఎల్లారావు, జి.ఎం.రాజు, సతీష్, వీర్ల హరి, పవన్, చినిమిల్లి నాని, ఇంకా పలువురు పాత్రికేయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏపీయూడబ్ల్యూజే 71 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యూనియన్ అనుబంధం తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన మోటార్ సైకిల్ ర్యాలీలో పలువురు పాల్గొని సంఘీభావం తెలియజేశారు ఏఐటీయూసీ నాయకులు ఓసూరి వీర్రాజు తాడికొండ శ్రీనివాసరావు సిపిఎం నాయకులు కర్రి నాగేశ్వరరావు బిజెపి నాయకులు నరిసే సోమేశ్వరరావు తదితరులు సంఘీభావం తెలియజేసిన వారిలో ఉన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ శివ కుమారుడు ఉత్తేజ్ మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహణ

యాడికి, ఆగస్టు 17 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వర్తిస్తున్న గద్దల శివ కుమారుడు ఉత్తేజ్ మొదటి పుట్టినరోజు వేడుకలు సోమవారం స్థానికంగా మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషుల సమక్షంలో అత్యంత వైభవంగా మరియు కన్నులపండువగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా యాడికి సీఐ శ్రీనివాసులు, టీడీపీ మాజీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, ప్రముఖ నాయకులు వేలూరు రంగయ్య, పరిమి చరణ్ హాజరయ్యారు. అతిథులు చిన్నారి ఉత్తేజ్కు కేక్ తినిపించి, పుష్పగుచ్ఛాలు అందించి ఆయురారోగ్యాలతో, సకల ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..బాధ్యతాయుతమైన పోలీస్ వ్యవస్థలో సేవలు అందిస్తున్న గద్దల శివ కుటుంబంలో ఈ వేడుక నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివ మిత్రులు, బంధువులు, పలువురు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వచ్చిన అతిథులకు విందు ఏర్పాటు చేశారు.



## పట్టణం 10వ వార్డు 121వ బూత్ లో జరిగిన "డోర్ టు డోర్" లో పాల్గొన్న చైర్మన్ గంటా త్రిమూర్తులు



భీమవరం, (నేటి శుభోదయ న్యూస్) : కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించి, వారి సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడానికే ఇంటింటికి ప్రచార కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మీ పిలుపు మేరకు భీమవరం పట్టణం 10వ వార్డు 121 వ బూత్ లో "డోర్ టు డోర్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలు స్థానిక అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో నేరుగా తెలుసుకుని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కొందరు మహిళలు తమ వార్డులో దోమల బెడద ఎక్కువగా ఉందని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .